# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 31 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 243 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

**జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,డిసెంబర్30(ప్రజాజ్యోతి): రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది.


మిగతా1 2లో..

## ఎట్టకేలకు తెలంగాణ ప్రతినిధులకు గౌరవం

**పాక్షికంగా లేఖలకు అనుమతి: ఛైర్మన్**

అమరావతి,డిసెంబర్30(ప్రజాజ్యోతి): తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను

మిగతా 2లో..



# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

### భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం

### ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సీఎం రేవంత్

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా,

మిగతా 2లో..

### మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పీవీ

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పీవీ
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం
- పీవీకి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కేటీఆర్
- దేశ ఆర్థిక వ్యవస్థకు దవ,దిశ చూపిన దార్శనికుడు
- మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు
- స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్

2 లో

- మన్మోహన్ దేశ గతినిమార్చిన నేత అని మంత్రుల కితాబు
- హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం
- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం






### ఇండ్లస్థలాల విషయంలో వాస్తవాలు తెలియకుండా

# సుప్రీం కోర్టు తీర్పు


- వేతన వ్యవస్థను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ విఫలం
- త్వరలో జర్నలిస్టులకు మెరుగైన హెల్త్ కార్డుల జారీ
- సోషల్ మీడియా ద్వార వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి
- రోజురోజుకు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్న మీడియా సంస్థలు
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: దేశంలో జర్నలిస్టులకు, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు ఒకేతాటిపైకి తెచ్చి ఇండ్లస్థలాలు విషయంలో ఇచ్చిన తీర్పు చాలా నిరాశపర్చిందని, ఈవిషయంలో వాస్తవాలను గ్రహించకుండానే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అధికారులతో స్వచ్ఛందంగా ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను కలిపి తీర్పు ఇవ్వడం చాలా దురదృష్టకరమన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులందరికి ఒకే రకమైన వేతనాలు అంటూ ఏమి లేవని అన్నారు. దేశంలో జర్నలిస్టుల విషయంలో వేతన వ్యవస్థ

మిగతా 12లో..

## తెలంగాలో పదిమంది ఐపిఎస్‌ల బదిలీ

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.




# హైదరాబాద్‌లో మరిన్ని.. పెట్టుబడులు పెట్టండి

### సత్యనాదెళ్లను మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్

### ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి




హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు..

మిగతా 2లో..

## ఫార్ములా కేసులో అత్యుత్సాహం ఎందుకో?

**ఈడీ నోటీసు అందిందన్న కెటిఆర్**

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది..దానిలో ఏమి అనుమానం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేపు కోర్టు లో చెబుతాం.. ఏ కేసులో దూకుడుగా లేని ఈడీ? ఈ కేసులో మాత్రం అత్యుత్సాహం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నేను ఎఫ్ఐఆర్ ను సవాల్ చేస్తున్నాను.. కోర్టు ఏమి చెబుతోంది.. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు కదా అన్నారు. మన్మోహన్ సింగ్ కోసం ప్రత్యేక సమావేశం పెట్టారు..పీవీ ని కూడా గౌరవించాలన్నారు. పీవీ కి కూడా న్యాయం జరిగే దాకా



మిగతా 12లో..

## నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

**3న ప్రారంభించనున్న సిఎం రేవంత్**

హైదరాబాద్,డిసెంబర్30 (ప్రజాజ్యోతి): ప్రతిష్టాత్మక అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం

మిగతా 2లో..

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

**పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా**

**కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్**



కరీంనగర్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంత్యర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మీషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమీషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.



## ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

**'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్**

న్యూఢిల్లీ, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి): ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగాన్ని చేపట్టనున్నది. సోమవారం రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్‌వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది. అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు.

మిగతా 12లో..

## సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత

**డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యథాతథం**

**అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు**

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని

మిగతా 12లో..

# న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు



## రూపాయి విలువ పడిపోతున్నా పట్టింపేది

**ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు**

న్యూఢిల్లీ,డిసెంబర్30(ప్రజాజ్యోతి): రూపాయి విలువ క్షీణతను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. యూపీఏ పాలనలో రూపాయి విలువ పడిపోయినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ప్రవర్తించిన తీరును గుర్తు చేసింది. ఇప్పుడు ఈ విషయంలో ఆయన వద్ద ఎటువంటి మాటలు లేవని విమర్శించింది.

మిగతా 12లో..

# సంపాదకీయం

## రుణాల ఎగవేతదారులపై చర్యలేవీ !

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు.బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పీవీ

### రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పీవీ

### మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం

### పీవీకి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కేటీఆర్

### దేశ ఆర్థిక వ్యవస్థకు దవ,దిశ చూపిన దార్శనికుడు

### మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు

### స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాజ్యోతి): మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్దాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్ధమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్ధం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. అవమానం చేస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసిన మహోన్నతులు వణకరు, బెనకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్ సింగ్‌లో చూశాం అన్నారు. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి.



కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు.
అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ-మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడించారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు. ఆయన ఎప్పుడూ పదవుల కోసం చూడలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. మన్మోహన్ సంతాప తీర్మానాన్ని మండలిలోనూ పెట్టి ఉంటే బాగుండేదని చెప్పారు.



# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

మొదటిపేజీ తరువాయి..

ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.
దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉ



న్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్ కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం. మన్మోహన్ మృతిపై ప్రపంచ దేశాలు స్పందించాయని.. మన్మోహన్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు.

# హైదరాబాద్‌లో మరిన్ని.. పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొ÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.



## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు. రైతు డిమాండ్ల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు సంఘాలు సోమవారం పంజాబ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నదాతల డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా బంద్ చేపట్టింది. ఈ బంద్‌తో రాష్ట్రం మొత్తం స్తంభించిపోయింది. రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు మూతపడ్డాయి. రోడ్డు, రైలు మార్గాలను రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్, బటిండాలోని రాంపురా ఫుల్, మొహాలీలోని ఐఐఎస్ఈఆర్ చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కురాలి రోడ్ టోల్ ప్లాజా, లాల్రూ సమీపంలోని అంబాలా ఢిల్లీ హైవే, ఖరార్ మొరిండా హైవే సహా కీలక మార్గాలను రైతులు దిగ్బంధించారు. పంజాబ్ అంతటా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మూతపడ్డాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200కిపైగా రోడ్లను రైతులు బ్లాక్ చేశారు. దీంతో రవాణా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రైతుల బంద్ రైళ్ల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీ పంజాబ్ మధ్య రాకపోకలు సాగించే దాదాపు 163 రైళ్లే సర్వీసులకు రద్దయ్యాయి. విమానాలు, వైద్య, పెళ్లి, ఉద్యోగ ఇంటర్వ్యూ సహా అత్యవసర సేవలను బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. రైతుల బంద్ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మొహాలి జిల్లా అంతటా దాదాపు 600 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. సీనియర్ పోలీస్ అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి.

## ఎట్టకేలకు తెలంగాణ ప్రతినిధులకు గౌరవం

మొదటిపేజీ తరువాయి..

అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సోమవారం సీఎంతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చించారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు చంద్రబాబు అంగీకరించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించేందుకు సీఎం అనుమతి ఇచ్చారని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం. నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రదర్శన ఈసారి 44 రోజులే జరగనుంది. ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు. నుమాయిష్ ద్వారా ఈసారి 10వేల మంది లబ్ధి పొందబోతున్నారు. నాంపల్లి గ్రౌండ్స్‌లోని 26 ఎకరాల్లో ఏర్పాటు అయ్యే నుమాయిష్‌లో.. ఈసారి దాదాపు 2300 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. ఇందులో కళాత్మక వస్తువులు, వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్, పిల్లలకు టాయ్స్, ప్లే థీమ్స్, ఫుడ్ కోర్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఇంకా రకరకాల వస్తువులు ప్రదర్శిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపారులు ఈ ఎగ్జిబిషన్‌లో స్టాళ్లు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి స్టాళ్ల కేటాయింపు పూర్తయినట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్‌లో ఈసారి కొన్ని ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. అవేంటంటే, జనవరి 6న మహిళలకు, జనవరి 31న పిల్లలకు స్పెషల్ డేలుగా కేటాయించారు. వాటర్‌కలర్ పెయింటింగ్స్, రంగోలి, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, మెహందీ పోటీలు ఉండనున్నాయి. సందర్శకులు ఎంట్రీ అయిన 45 నిమిషాల వరకూ ఉచిత వై÷ సదుపాయం కల్పించ నున్నారు నిర్వాహకులు. 'ఎగ్జిబిషన్ యాప్' ద్వారా ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. నుమాయిష్ వెళ్లేవారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. మెట్రోలో వెళ్లాలనుకునేవారు గాంధీభవన్‌లో దిగి అక్కడి నుంచి 5 నిమిషాల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకోవచ్చు. ఎంట్రీ టికెట్ ధర రూ.50లుగా నిర్ణయించారు. పిల్లలకు ఉచితం. శని, ఆదివారాల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకూ తెరిచి ఉంటుంది. మిగిలిన రోజుల్లో రాత్రి 10.30 వరకూ ఉంటుంది. మహిళల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసింది.

## పదవి విరమణ చేసిన అంగన్వాడీ కార్యకర్తలకు సన్మానం

**బెజ్జూర్, డిసెంబర్30(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఇటివలే పదవి విరమణ చేసిన అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం



అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు చేసి వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ కరుణ , అంగన్వాడీ టీచర్,ఆయాలు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి
### బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య



**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య హెచ్చరించారుబి . సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సర్కిల్ పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు .

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి
### బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్దులుద్దీన్



**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్దులుద్దీన్ హెచ్చరించారుబి . బిసోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని రూలర్ పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు .

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి: సిఐ కుమారస్వామి



**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తాండూరు సిఐ కుమారస్వామి హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సర్కిల్ పోలీసు అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

## తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు సన్మానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మరియు నేతకానీ రాష్ట్ర నాయకుడు కొండ గుర్ల వేద ప్రకాష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం





జరిపారు ఈ సందర్బంగా వేద ప్రకాష్ మాట్లాడుతు పాత్రికేయ వృత్తి చాలా పవిత్ర మైనది దాన్ని చాలా జాగ్రత్త గా నిర్వహించాలని మరియు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలని అన్నారు జర్నలిస్ట్ హక్కులకోసం ప్రభుత్వం కూడా ఎల్లప్పుడూ తోడ్పాటు తుంది అని అన్నారు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో తాండూర్ ఐబి ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సాగర్, ఉపాధ్యక్షుడు దుర్గం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, కోశాధికారి శివ శంకర్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేయాలి

**స్వప్రయోజనాలకు వారిని పావులుగా వాడుకోవద్దు**

**వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్**

**జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంస్థాగత నిర్మాణ బాధ్యులుగా పార్వతి రాజేష్ పేరు ప్రకటన**

**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** సమాజ పద నిర్దేశకులైన జర్నలిస్టులకు నాయకత్వం వహించే సంఘాల నేతలు నిబద్ధతతో వారికి మార్గ నిర్దేశం చేయాల్సింది పోయి తమ స్వప్రయోజనాలకు వారిని పావులుగా వాడుకోవడం అత్యంత




విచారకరమని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శిశివనాద్రి ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ పాత్రికేయుడు పార్వతి రాజేష్ అధ్యక్షతన జరిగిన డబ్ల్యూజేఐ సన్నాహక సమావేశానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా తయారయ్యాయన్నారు. రాష్ట్రంలోని 80 శాతం మంది జర్నలిస్టులకు వేతన వ్యవస్థ లేకుండా పోయిందన్నారు.సర్కులేషన్, ప్రకటనల సేకరణ కర్తలుగా జర్నలిస్టులు మారిపోవడం దురదృష్టకర పరిణామమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల స్థితిగతుల్లో మార్పు తేవాల్సిన, ఈ దుస్థితి నుండి వారిని బయటపడేయాల్సిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడంలో ఇప్పటివరకు ఈ రంగంలో పని చేస్తున్న ట్రేడ్ యూనియన్ల వైఫల్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా మారిందని కూడా వారు చెప్పారు. ఆయా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టుల జీతభత్యాలు, ఇతర సౌకర్యాల కల్పన బాధ్యతల నుండి యాజమాన్యాలు ఎప్పుడో వైదొలిగిపోగా, ఆ బాధ్యతను గుర్తు చేయాల్సిన జర్నలిస్టు సంఘాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ వస్తున్నాయని వారు మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో న్యాయ పరమైన హక్కుల కోసం జర్నలిస్టులకు మార్గం చూపించేందుకు దేశంలోనే అతిపెద్ద కార్మిక రంగ సంస్థ బీఎంఎస్ ఆధ్వర్యంలోని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చిందని కరుణాకర్, ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. వృత్తి పరమైన సవాళ్లను జర్నలిస్టులు ధీటుగా ఎదుర్కొనేందుకు, పనికి తగ్గ వేతనాలు దక్కించుకునేందుకుజర్నలిజం రంగంలోకి నూతనంగా వస్తున్న వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని వెల్లడించారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, ఆరోగ్య భీమా, నివేషణ స్థలాల విషయంలో అర్హులందరికీ న్యాయం జరగాలన్నది తమ అభిమతం అని, దానికోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. పాత్రికేయ రంగంలోకి నూతనంగా వస్తున్న వారికి శిక్షణ తరగతులు ఇప్పించడంలో మీడియా అకాడమీ వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. అవసరమైన పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ తరగతుల కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవలే తాము రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాద్ లో నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. అక్రిడికేషన్లు, ఎంప్యానల్మెంట్, రేట్ కార్డ్ విషయం లో స్థానిక పత్రికలకు అన్యాయం జరిగితే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన డబ్ల్యూజేఐ సన్నాహక సమావేశానికి 50 మందికి పైగా జర్నలిస్టులు హాజరయ్యారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా యూనియన్ నాయకులు దారం జగన్నాథరెడ్డి, పార్వతి రాజేష్ ,చొక్కారపు శ్రీనివాస్, దుస్స శివప్రసాద్ ,పరశు రామ్ ,ముత్యం వెంకటేష్,ఓదెలు,రాజు,గట్టయ్య , అనిల్,వెంకటేష్, రాజేష్,గౌతం,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంస్థాగత నిర్మాణ బాధ్యులుగా పార్వతి రాజేష్ ను ప్రకటించారు.

## ప్రజా సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలి

**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి )**





ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 2025 నూతన సంవత్సర వే డుకలను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించుకోవాలి
### జిల్లాఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్



**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)** రానున్న 2025 నూతన సంవ త్సర వేడుకలను జిల్లావ్యాప్తం గా సంతోషాల నడుమ, ప్రశాం త వాతావరణంలో నిర్వహిం చుకోవాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పలు సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా అర్ధరాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా బృం దాలు ఏర్పాటు చేసి నిరంత రంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహి స్తూ అప్రమత్తంగా ఉండడం జరుగుతుందని తెలియజేశా రు. ఎలాంటి అత్యవసర సమ యంలోనైనా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్ర జలకు సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇతరుల కు ఇబ్బందిని కలగజేయకుం డా నూతన సంవత్సర వేడుక లను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు కొన్ని నిబంధనలు సూచించారు.నూతన సంవత్స ర వేడు కలను ఏర్పాటు చేసు కునే కార్యక్రమాలు రాత్రి 12 30 గంటల వరకు పూర్తి కావా లి, తర్వాత కొనసాగితే చట్టప రమైన చర్యలు తప్పవని హె చ్చరించారు. పిల్లల పట్ల జాగ్ర త్తలు పాటించాలని, తల్లిదం డ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు.డిసెంబర్ 31న డీజేలకు, అధికంగా శబ్దం చేసే సౌండ్ సిస్టంలకు అనుమ తులు లేవని నిబంధనలకు వి రుద్ధంగా వినియోగిస్తే చట్టపర మైన చర్యలు తప్పవని సూ చించారు.యువత మద్యం మత్తులో వాహనాలు నడప రాదని, అదేవిధంగా రాష్ డ్రై వింగ్, త్రిబుల్ రైడింగ్, బైక్ రే సింగ్ లాంటి వాటికి పాల్పడరా దని అన్నారు.నూతన సంవ త్సర వేడుకులలో నిషేదిత డ్ర గ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను విక్రయించినా, విని యోగించినా చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమో దు చేస్తామని, వారి వల్ల ఏదై నా ప్రమాదం సంభవించినట్ల యితే సంరక్షకుల పైన కేసులు నమోదవుతాయని తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఇబ్బంది పెట్టినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్ర దేశాలలో, ప్రభుత్వ స్థలాలలో మద్యం సేవించి నట్లయితే సం బంధిత కేసులు నమోదు అవు తాయని సూచించారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల లో మూసివేసి, మైనర్లకు మ ద్యం అమ్మకూడదని తెలిపా రు. నూతన సంవత్సర వేడుక ల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయి నా నిర్వాహకులు తప్ప ని సరి గా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసు కోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ, పోలీసు సిబ్బంది కి, అధికారులకు రానున్న 202 5 నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేస్తూ, సూ చించిన నియమ నిబంధన లను అధిక్రమించినట్లయితే చర్యలు తప్పవని, ప్రతి ఒక్క రూ పోలీసు వ్యవస్థకు సహ కరించి పైన పేర్కొన్న నిబంధన లను తప్పకుండా పాటించాల ని సూచించారు.

## తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు సన్మానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మరియు నేతకానీ రాష్ట్ర నాయకుడు కొండ గుర్ల వేద ప్రకాష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిపారు ఈ సందర్బంగా వేద ప్రకాష్ మాట్లాడుతు పాత్రికేయ వృత్తి చాలా పవిత్ర మైనది దాన్ని చాలా జాగ్రత్త గా నిర్వహించాలని మరియు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలని అన్నారు జర్నలిస్ట్ హక్కులకోసం ప్రభుత్వం కూడా ఎల్లప్పుడూ తోడ్పాటు తుంది అని అన్నారు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో తాండూర్ ఐబి ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సాగర్, ఉపాధ్యక్షుడు దుర్గం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, కోశాధికారి శివ శంకర్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి
### తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్



**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ హెచ్చరించారుబి . బిసోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు .

## వివరాల సమర్పణకు నేడు తుది గడువు

**జన్నారం, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** జన్నారం మండలంలోని పొన్కల్ అనుబంధ జువ్విగూడలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగింది.



సోమవారం గ్రామంలో అంగన్వాడి టీచర్ శ్యామల ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ యాపులో వచ్చిన పేర్ల ఆధారంగా ఆమె వారి ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలను సేకరించారు. మంగళవారం సర్వేకు తుది గడువని, ప్రజలు పూర్తి వివరాలు ఇవ్వాలని ఈవో రాహుల్ కోరారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి: మాదారం ఎస్సై సౌజన్య



**బెల్లంపల్లి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మాదారం ఎస్సై సౌజన్య హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు .

## బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగవద్దు: ఎస్ఐ



**జన్నారం, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ హెచ్చరించారు. నూతన సంవత్సరం నేపథ్యంలో మద్యం తాగి వాహనాలు నడుపవద్దని ప్రజలకు సూచించారు. మండలంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు వాహనాలను నిరంతరం తనిఖీ చేస్తారని, డీజేల వినియోగానికి అనుమతి లేదని వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి



**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):** ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుదారుల వివరాలు ఆన్ లైన్ లో లభ్యంగా లేనట్లయితే, ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాని ఎడల తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తునకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పలువురు నిరుద్యోగులకు ఉద్యోగాలు



**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి )** ఉద్యోగ మేళా ద్వారా పలువురు నిరుద్యోగులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సీతారాం స్పిన్నర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో పలువురు నిరుద్యోగులకు ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 100 మంది హాజరు కాగా, 60 మంది ఉద్యోగాలకు దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. 22 మందిని తక్షణమే వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసి, 37 మంది దరఖాస్తులను పరిశీలించవలసి ఉన్నదని, ఆ ప్రకటనలో తెలిపారు.

## జక్లేర్‌లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని విధాలుగా అందుబాటులో ఉండేందుకు ఆర్టీసీ కార్గో సేవలను ప్రారంభించినట్లు ట్రాఫిక్ మేనేజర్ ఇషాక్ విన్ మహమ్మద్ తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా







మఖ్తల్ నియోజకవర్గంలోని జక్లేర్ ఆర్టీసీ బస్సు స్టేజ్ సమీపంలో ఈ ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండేందుకు ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోనాలన్న ఉద్దేశంతో మహబూబ్ నగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఏటీఎం అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇషాక్ విన్ మహమ్మద్ ఆర్టీసీ సిబ్బందితో కలిసి కార్గో సేవలను ప్రారంభించడం జరిగింది. జక్లేర్ గ్రామ బస్సు స్టేజ్ సమీపంలో ఆర్టీసీ కార్గో సేవలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు ఆర్టీసీ అధికారులకు ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్గో నిర్వాహకుడు కే.వెంకటేష్ గౌడ్,నారాయణపేట డిఎంఈ రవికుమార్,షాద్ నగర్ డిఎంఈ శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్,బసవరాజ్,శివకుమార్, వీరేష్, మహదేవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మర్రి జంగి రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నాగం జనార్ధన్ రెడ్డి

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**
తిమ్మాజిపేట మండలం నేరేళ్ళపల్లి గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి





తండ్రి కీర్తిశేషులు జంగి రెడ్డి దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి పాల్గొని మర్రి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.నాగం జనార్ధన్ రెడ్డి వెంట అర్థం రవి, తిమ్మాజిపేట పాండు, బాలగౌడ్, లక్ష్మయ్య,బోనాసి లక్ష్మయ్య, రామ్మోహన్ రెడ్డి, సుభాష్,కురుమయ్య,రాజవర్ధన్ రెడ్డి%అ%ఉన్నారు.

## కోదండపురం యూత్ కు క్రికెట్ కిట్టును అందజేసిన వెంకటేష్

**అలంపూర్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):**
ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామ యువతకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే




ఎస్.ఎ.సంపత్ కుమార్ ఏఐసీసీకార్యదర్శి ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహా నాయుడు, పుల్లారెడ్డి, తిరుపతి, మందశేంకర్, ఆంజనేయులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
### –జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని





కలెక్టర్ బాదావత్ వసంతోష్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి కార్యక్రమానికి 26 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు.వివిధ ప్రాంతల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సీతారామా రావ్ లకు విన్నవిస్తూ అర్జీలను అందించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పారష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మారదు.. కాట్రేవుపల్లి, రాయికోడ్,రుద్రసముద్రం గ్రామాల తలరాతలు మారవు

### తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం
### గత రెండు సంవత్సరాల నుంచి ఆ రోడ్డుల మరమ్మతును పట్టించుకోరా...??
### నిత్యం ప్రయాణికులకు నరకయాతన

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**
గత నాలుగు నెలల ముందు వర్షాకాలంలో మఖ్తల్ మండలం కాట్రేవుపల్లి, రాయికోడ్ గ్రామాల ప్రజలు



రైతులు ఇటుక బట్టీల నుంచి అధిక లోడుతో వచ్చే లారీల వల్ల రోడ్డు గుంతల మయంగా మారి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని నిరసనలు చేపడితే అధికారులు కలెక్టర్ దృష్టికి వెళ్లకుండా 20 రోజుల గడువు ఇవ్వమని ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి తూతూ మంత్రంగా అట్టి రోడ్డును వేసి చేతులు దులుపుకున్న వైనం చూస్తున్నాం ఇదిలా ఉంటే మఖ్తల్ నుంచి ప్రతినిత్యం కర్నూలు గద్వాల్ జూరాల ఆత్మకూరుకు చాలామంది ప్రజలు వెళ్లి వస్తూ ఉంటారు అయితే దండు నుంచి జూరాల వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది దానిని పట్టించుకునే నాధుడే లేడా అని రుద్రసముద్రం రామలింగం అధికారులను ప్రశ్నించారు. ప్రతినిత్యం దండు గ్రామ సమీపంలోని కాట్రేవుపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా వెలిసిన ఇటుక బట్టీల నుండి అధిక లోడుతో ఉన్న బండ్లు తిరగడం వల్ల దండు సమీపంలో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది రాత్రి సమయంలో 2 వీలర్ నడపాలంటే చాలా




భయమేస్తుంది అదే విధంగా అనేకసార్లు చాలామంది ప్రజలు అదుపుతప్పి కింద పడ్డ రోజులు కూడా ఉన్నాయి. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినా లేదా మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు రావాలన్న మరీ ముఖ్యంగా ప్రసవం సమయంలో గర్భిణీ స్త్రీలను తీసుకువెళ్లేందుకు తమ గ్రామాలకు అంబులెన్స్ రావాలంటే అధ్వానంగా మారిన రోడ్ల కారణంగా గ్రామాలకు ఆంబులెన్స్ రావడానికి గంట సమయం పడుతుందని అందువల్ల కొన్నిసార్లు ఊహించని సంఘటనలు చోటుచేసుకున్నాయని రుద్రసముద్రం రామలింగం మండిపడ్డారు. ప్రభుత్వాలు మారుతున్న ఈ గ్రామాల ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ గ్రామాల ప్రధాన సమస్యలైన ఈ రోడ్లను బాగు చేసి



పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య,బాల్రెడ్డి,నర్సింలు, రాజేందర్,వెంకటేష్, సూరి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్30:**
నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్ధాలపై జిల్లాలోని




మూడు నియోజకవర్గాలలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం( నార్కోటిక్ డ్రగ్స్ )పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు... జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని జూనియర్,డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఇటీవలే కోస్గి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు.కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్



ఎడ్యుకేషన్ అధికారి నేతృత్వంలోనూ ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం,ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ మేళాలలో,యూత్ క్లబ్ ల సమావేశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆబ్కారీ శాఖ అధికారి అశోక్ కుమార్ ఇటీవలే పట్టుకున్న ఆల్ఫాజోలం గురించి కలెక్టర్ కు తెలుపుతూ.. 2015 (గత పదేళ్ల )తర్వాత మళ్ళీ ఆల్ఫా జోల%శీ% కేసు నమోదు అయిందని తెలిపారు.మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్రనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిఇఓ గోవిందరాజులు, డిఐఈఓ సుదర్శన్, ఆర్టీవో మేఘా గాంధీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సి సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**-గర్భిణీ స్త్రీలకు టీకాలు సకాలంలో వేయాలి**
**-రక్తపోటు వ్యాధిగ్రస్తులకు నెల పరిక్షలు చేయాలి**
**-జిల్లా వైద్యాధికారి కే వి.స్వరాజ్యలక్ష్మి**

**నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**
ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి కే.స్వరాజ్యలక్ష్మి అన్నారు.సోమవారం అచ్చంపేట ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కేవీ. స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాంతీయ డివిజన్ పరిధిలోని వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని 100% లక్ష్యసాధన దిశగా పనిచేయాలని గర్భిణీ స్త్రీ లను 12 వారాలలోపే నమోదు చేసుకోనిగర్భిణీలకు మూడవ,నాలుగవ పరీక్షలు తప్పనిసరిగా గైనకాలజిస్ట్ డాక్టర్స్ చేయించాలని 102 వాహన సేవలను గర్భవతుల కోసం వినియోగించుకోవాలని,ముందస్తుగా గుర్తించి వారు సురక్షిత మాతృత్వం పొందే వరకు ప్రత్యేక ఫాలో ఆఫ్ చేయాలన్నారు.ముఖ్యంగా రవాణా సౌకర్యం లేని చెంచు పెంటల్లోని గర్భవతులను ప్రశవ తేది కంటే పది రోజుల ముందే ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేయాలన్నారు. వందరోజుల



కార్యక్రమంలో ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు నివారణ,చికిత్స గురించి అవగాహన కల్పించాలని అనుమానితులందరికి పరీక్షలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్లు రవికుమార్ నాయక్,కృష్ణమోహన్,తారా సింగ్,డిపిఓ రేనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి: డీఎస్పీ ఎన్ లింగయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి డిసెంబర్ 30:**
నారాయణపేట జిల్లాలో నూతన సంవత్సర సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ.... ఈనెల 31న రాత్రి జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు.




### పోలీస్ వారి సూచనలు

1. న్యూ ఇయర్ వేడుకలు 12:30ఏయం లోపు ముగించుకోవాలి.
2. రోడ్డు పైన కేక్ కటింగ్, న్యూ సెన్స్ చేసిన లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.
3. బహిరంగ ప్రదేశాల్లో సౌండ్ బాక్స్ మరియు డిజె లను ఉపయోగించొద్దు.
4. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం.
5. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.
6. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.
7. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
8. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని డీఎస్పీ ప్రజలకు సూచించారు మరియు సంబంధిత పోలీస్ వారికి సహకరించగలరని తెలిపారు.జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్30:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు



సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధి దారుల కుటుంబ సభ్యులకు పిఏసిస్ చైర్మన్ నర్సిములు అందజేశారు.మద్దూర్ కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో మద్దూరు మండల పరిధిలోని 20 మందికి గాను 10 లక్షల 28 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.హన్మా నాయక్ గ్రామ పరిధిలోని సలోని తండ గ్రామానికి చెందిన రుక్మిణి బాయికి మంజూరైన రూ.50వేల ఎల్‌వోసీ లెటర్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ముఖ్యమంత్రి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేద ప్రజలకు వరం లాంటిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి,విరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మాంటిస్సోరిలో ఫన్ గేమ్ వేడుకల సందడి

**అలంపూర్,డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో అదివారం నైట్ విద్యార్థులు ఫన్ గేమ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థుల ఆటపాటలు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని సంతరించుకుంది. మ్యూజికల్ చైర్స్ పలు



సృజనాత్మకత ఆటలు నిర్వహించబడ్డాయి. ప్రతి గేమ్ లో విద్యార్థులు తమ ఉత్సాహాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి ఫన్ గేమ్ వేడుకలకు ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడారు.ఈ తరహా ఆటలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో తోపాటు విద్యార్థుల మదిలో సృజనాత్మకతను జోడించడంలో కీలకమైనవిగా ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు వివిధ ఆటల్లో పాల్గొని వేడుకను మరింత రంగు రంగులుగా మార్చారు.విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.వేడుకల విజయవంతం కోసం కృషి చేసిన అందరికీ పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి. రవి ప్రకాశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్ 30:**
నారాయణపేట జిల్లాలో ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు.సోమవారం



ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి కలెక్టర్ సిక్త పట్నాయక్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి,కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 39 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్,ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి తో కలసి ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై (122) అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించి ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ఆయా సమస్యలను మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి లో రెవెన్యూ శాఖకు సంబంధించి -36, జిల్లా పరిషత్ -18, కలెక్టరేట్- 10, జిడబ్ల్యుఎంసి- 8, డిఆర్డిఓ- 6, జిల్లా పంచాయతీ అధికారి -8, విద్యాశాఖ -6, లీడ్ బ్యాంక్ మేనేజర్-5, వైద్య ఆరోగ్య శాఖ-5, పోలీస్ శాఖ-4,ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు వచ్చాయి.



ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన కలెక్టర్

ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు.

పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదే శించారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌస ల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలి

*సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన
*సిపిఎం కార్యాలయం నుండి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ
*సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ. వెంకటేష్



**బచ్చన్నపేట డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిరసన చేసారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్, మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వాక్యాలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం లోకి చెప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతుందన్నారు. దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి అదానీ ఆస్తులు పెంచే పనిలో కేంద్ర ప్రభుత్వము ఉందని ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా అలాగే అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య,బైరగోని బలరాములు, నాయకులు రామగళ్ల అశోక్, నరసింహస్వామి,బత్తుల చంద్రయ్య, కురుదుల సిద్దయ్య, ఇంజ నాగయ్య, మినలాపురం మల్లయ్య,మానేపల్లి నిర్మల, కర్రే మమత,కొమ్ము శిరీష, జంగిటి లక్ష్మి, పాకాల నవనీత,పికిలి భాగ్య, బొట్టు సుమలత, కస్తూరి కవిత, మోత్కూర్ ఎల్లమ్మ, బూరెల దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):** మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల బండ కొమురమ్మ, మారపాక కొమరయ్య మరణించారు. ఈ సందర్భంగా సోమవారం స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి వారి ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి ఒక్కక్క కుటుంబానికి 5000/- ఆర్థిక సాయం చొప్పున ఇరువురు కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ కట్టమల్లు , ఉపాధ్యక్షులు గుండె యాదగిరి, మార్క శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, గౌడ సంఘ అధ్యక్షులు బొంగోని యాదగిరి గౌడ్, పులిగిల్ల రాజు, మేకల రాజయ్య గారు,మారపాక శ్రీనివాస్, మారపాక యాకస్వామి, బర్మా రాజు, తాటికొండ సంపత్, బలిజ రాజు, పాలకుర్తి నాగరాజు, తాడూరు సునీల్,పులి రవి, దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్, మరియు మృతుడి కుల పెద్దలు మరియు గ్రామ పెద్దలు , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో అయ్యప్ప స్వాములకు వంట గిన్నెల పంపిణీ



**రాయపర్తి, డిసెంబర్ 30, ప్రజా జ్యోతి.** అయ్యప్ప స్వాములకు ఎస్. ఆర్ .ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25,000 రూపాయలు విలువ గల వంట గిన్నెలు సోమవారం అందజేసిన ఎస్సార్.అర్. అర్.ఫౌండేశన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామం అయ్యప్ప కమిటీ కోరిక మేరకుఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.అయ్యప్ప స్వాములు నిత్య అన్నదాన కార్యక్రమానికి వంట చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్పడంతో వారి కోరిక మేరకు 25,000 రూపాయల వంట గిన్నెలు హైదరాబాద్ ఆఫీసుకు పిలిపించి వారికి ఇప్పించడం జరిగింది. దీంతో అయ్యప్ప స్వాములు అందరూ సంతోషం వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వాములు వేడుకున్నారు.

## చెల్పూర్‌లో పదవి విరమణ వేడుకలు నిర్వహించిన మాజీ ప్రజా ప్రతినిధులు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30** గత 22 సంవత్సరాలుగా గణపురం మండలంలో పంచాయతీ కార్యదర్శిగా వివిధ హోదాలో పనిచేసిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివని చెల్పూర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. సోమవారం పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, తాజా మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూధన్ రావు, నాయకులు చెన్నూరి మధుకర్, ముదురుకోళ్ల విద్యాసాగర్ దారకొండ నాగరాజు,కంచర్ల కుమార్, చెన్నూరి శంకర్, సిబ్బంది వేణు,రఘు,తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక వరంగల్‌కు బస్టాండ్ ఎక్కడ...



- కూల్చిన బస్టాండ్ స్థానంలో పనులు మరిచారా
- నన్నపునేనిది నయవంచన.. కొండాది అసమర్థత..
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలు
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ సిటీ, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం పేరుతో సోమవారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో మహా ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకో కపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తా మంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయ మాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేద న్నారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రం గా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపో వడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పాలన.. బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి నగరానికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ పనులు చేపడి తే ఎలా ఉంటుందో వరంగల్ రైల్వే స్టేషన్ చూస్తే అర్థమ వుతుందన్నారు. వరంగల్‌కు బస్టాండ్ లేక.. సరైన బస్సు లు రాక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్ర యాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, ఈ పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా, గురుమూర్తి శివ, వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మరియు జిల్లా పదాధికారులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, డివిజన్/మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## సంతోషాల మధ్య వేడుకలు జరుపుకోవాలి

* రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి.



**రఘునాథపల్లి, డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి)** సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ. నూతన సంవత్సర వేడుకలను శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా జరుపుకోవాలని వేడుకల పేరుతో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజా జీవనానికి ఆటంకం వాటిల్లకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డిసెంబర్ 31 రాత్రి 1:00 సమయం దాటి బయటికి వస్తే చర్యలు తప్పవని అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించాలన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

* యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు



**మరిపెడ,డిసెంబర్30 (ప్రజాజ్యోతి)** మరిపెడ మండల కేంద్రంలో యుఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన యుఎస్ఎఫ్ఐ నాయకత్వం యుఎస్ ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్మెంటు స్కాలర్షిప్లు 8వేలపై కోట్లు చిలుకు విడుదల చేయాలని సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కస్తూర్బా గాంధీ విద్యార్థులు విద్య దూరం కాకుండా ప్రభుత్వం విచారణ జరిపి విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా ఏర్పాటు చేయాలని సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతం చేయాలని గర్ల్స్ కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మోడల్ పాఠశాల ఠాగూర్ కళాశాల బస్టాండ్ సెంటర్ కు వచ్చేటువంటి ఆడపిల్లలను ఆకతాయిలు ర్యాగింగ్ చేస్తున్నారు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వీరబాబు అన్నారు. ఆకతాయిల వల్ల విద్యార్థులు విద్యకు దూరమయ్యేటువంటి అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు అక్షిత్, చరణ్, మణికుమార్, మణికృష్ణ,ఫర్హాన్,దివ్య అఖిల,జోష్ణ,శృతి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

మోడల్ స్కూల్ విద్యార్థి గండి సాయి ప్రథమ స్థానం

**మరిపెడ,డిసెంబర్30(ప్రజాజ్యోతి)** మరిపెడ మండలంలోని అన్ని హై స్కూల్ విద్యార్థులకు మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు.టీఎస్ మోడల్ స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి గండి సాయి ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచాడు.జెడ్పిహెచ్ఎస్ మరిపెడ హై స్కూల్ కు చెందిన విద్యార్థి దామోదర్ ద్వితీయ స్థానంలో నిలిచాడు.ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి గండి సాయికి మరిపెడ ఎంఈఓ అనితా దేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో జరిగే సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఈ విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూల్లో సోషల్ సబ్జెక్ట్ టీచర్లు పాల్గొన్నారు.



# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్



**కొత్తగూడ డిసెంబర్30(ప్రజాజ్యోతి)** ఈరోజు స్థానిక కొత్తగూడ మండల సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం పార్టీ జిల్లా నాయకులు, బూర్కా వెంకటయ్యలుమాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హోం శాఖ మంత్రి అమిత్ షాన్ వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే, అగౌరవ పరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదని ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే. అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం విచారకరం అని వారు అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలపై రుద్దుతూ దేశంలో మత ఘర్షలకు రెచ్చగొట్టుతూ హిందూ మతం వాదాన్ని దేశంలో ప్రచారం చేస్తూ దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమైనదని వారు అన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తోంది.ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు పసునూరి రాజమల్లు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ కొత్తగూడ మాజీ జడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, రామ్ సింగ్, తోలం నిర్మల, మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, సువర్ణపాక నరసయ్య (బాబీ), సుధాకర్, గట్టి సాంబయ్య, మేడ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను లోక్ సభలో ప్రస్తావించాలి



- ఎంపీ కడియం కావ్యకు వినతిపత్రం అందించిన లియాఫీ 1964 యూనియన్ నాయకులు

**వరంగల్ సిటీ, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య కు లియాఫి 1964 యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. లియాఫి 1964 వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీ కడియం కావ్య ను యూనియన్ నాయకులంతా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. సుమారు 30 నిమిషాల పాటు సమస్యలన్నీ విన్న ఎంపీ కడియం కావ్య తప్పకుండా ఇట్టి సమస్యలపై పార్లమెంట్లో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్యకు వరంగల్ డివిజన్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు వై వి కృష్ణారావు, వరంగల్ 1 బ్రాంచి అధ్యక్షులు శాగి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, కోశాధికారి చందా విద్యాసాగర్, వరంగల్ 2 బ్రాంచ్ అధ్యక్షులు రాజా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తండా అశోక్, హనుమకొండ బ్రాంచ్ అధ్యక్షులు వాసిరెడ్డి అప్పారావు, నర్సంపేట బ్రాంచ్ కోశాధికారి ఎం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లకు పోటెత్తిన భక్తులు



**ఘనపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 30** కోట గుళ్ళ లో ఘనంగా సోమవతి అమావాస్య పూజలు గణపేశ్వరుడు, నందీశ్వరునికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ భారీగా తరలివచ్చిన భక్తజనం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో సోమవారం సోమవతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి, పంచామృతాలతో రుద్రాభిషేక నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని, భవాని మాతను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు పూలమాలతో అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు కటుకూరి శ్రీనివాస్ మామిండ్ల మల్లికార్జున్ కొయ్యల గౌతమ్ గొట్టిముక్కులా శ్రీనివాస్ వాసు అయ్యప్ప స్వామి భక్తులు మరియు శివయ్య భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సిపిఐ బహిరంగ సభకు తరలివెల్లిన కమ్యూనిస్టు నాయకులు,కార్యకర్తలు

**చింతపల్లి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
అనునిత్యం ప్రజలకోసం పోరాడేదే ఎర్రజెండా అని హక్కుల కోసం సంఘాలను ఏర్పాటు చేసింది.పలు దేశాలతో పాటు రాష్టాల్లో పాగా వేసి ప్రజల పక్షాన నిలిసి



పోరాటాలు చేస్తుందని పలువురు నాయకులు చెప్పుకొచ్చారు.నేడు నల్గొండ జిల్లా కేంద్రంలోని జరుగుతున్న దశబ్ధి ఉత్సవలకు చింతపల్లి మండలంలోని ప్రతి గ్రామం నుండి కమ్యూనిస్టు కార్యకర్తలు,నాయకులు ఎర్రజెండా నీడలో మేమున్నాము అన్నట్లుగా మహిళలు ఎర్ర చీరాలతో,యువకులు, నాయకులు ఎర్రజెండా కలర్ లో ఉండే అంగీలను ధరించి బహిరంగ సభకు తరలి వెళ్లారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

**మల్లేపల్లి,డిసెంబర్30(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు కొండమల్లేపల్లిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఘనంగా



ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఎస్ఐ కేరళ రాష్టంలోని త్రివేంద్రంలో ఏర్పడిందని పేర్కొన్నారు.

## ఉపాధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఏపీడి శిరీష

**నడిగూడెం ,డిసెంబర్ 30 ,ప్రజా జ్యోతి:**
ఉపాధి పనుల నిర్వాణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా ఏపీడీ శిరీష అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అధ్యక్షతన నిర్వహించిన 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి పనులపై 15వ విడత మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆమె మాట్లాడుతూ పనుల



గుర్తింపు, కూలీల హాజరు, రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆశారాణి,అంబుడ్మెన్స్ లచ్చిరాం నాయక్ వై. లింగారెడ్డి,ఎస్ఆర్పి సాంబశివచారి, అడిషనల్ ఎస్ఆర్పి సురేష్, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, డి ఆర్ పి లు, వీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వైద్యుడి దాతృత్వం.. ప్రభుత్వ పాఠశాలకు లక్ష రూపాయల విరాళం

### 48 సంవత్సరాలుగా మండల ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వేదం ఆంజనేయ శాస్త్రి


**మల్లేపల్లి, డిసెంబర్ 30, ( ప్రజాజ్యోతి):**
కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వేదం ఆంజనేయ శాస్త్రి కొండమల్లేపల్లి



పట్టణంలో లక్ష్మీ క్లినిక్ పేరుతో 1977 సంవత్సరంలో హాస్పిటల్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయితో వైద్య సేవలు అందించేవారు. అప్పటినుండి ఇప్పటివరకు మండల ప్రజలకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం అందించి అందరి మన్ననలు పొందారు. తన భార్య వేదం అరుణ గత కొన్ని సంవత్సరాల క్రితం అకాల మరణం పొందారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం విద్యార్థులకు, పేదవారికి దానధర్మాలు చేసుకుంటూ వచ్చేవారు. కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం తన అనుచరుడు కృష్ణయ్య ద్వారా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ నాగేశ్వరరావుకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు వారిని అభినందించారు. ఈ డబ్బులను 9వ తరగతి చదివే విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వాల్సిందిగ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాను నాయక్, సైదా నాయక్, నరసింహ, శ్రీనివాస్ ,ప్రభావతి, కవిత, నాగమణి, శ్రీధర్ రెడ్డి, నాగేందర్, సిహెచ్ కృష్ణయ్య, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**నాంపల్లి,డిసెంబర్,30(ప్రజాజ్యోతి):**
మండలంలోని లింగోటం గ్రామ పంచాయతీ స్మశాన వాటిక చుట్టు ఉన్న పెన్సింగ్, మరియు ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్ దొంగిలించిన వారిపై బాత్రూం డోర్లు ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నాంపల్లి మండల అభివృద్ధి కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్లో లింగోటం యువకులు పిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తులకు ఆటంకం కలిగించే ఎంతటి వారైనా చర్యలు



తప్పవని ఎస్ఐ మొగుళ్ళ శోభన్ బాబు తెలిపినట్టు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ యువకులు నలిమేల నరేష్, జుకూరి కొండల్, నల్లగాసు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

- సర్వేను వేగవంతం చేయాలి
- గడువులోగా సర్వే పూర్తి చేయాలి
- బాధ్యత అంతా మండల ప్రత్యేక అధికారులదే
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేయనివారు ప్రస్తుతం ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాల పై ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా వివిధ కారణాల వల్ల కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోలేదని, అలాంటివారు ఇప్పుడు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో లేదా మున్సిపాలిటీకి చెందిన వారైతే మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన ఈ నెల 31 లోపు సర్వేను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, సర్వే



చివరి దశకు చేరుకున్నందున జాగ్రత్తగా, నాణ్యతగా ఉండేలా చూడాల్సిన అవసరం మండల ప్రత్యేక అధికారులపై ఉందని ఆమె చెప్పారు. సర్వే నాణ్యత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బాగా చేయటం పట్ల ఆమె మండల ప్రత్యేక అధికారులను, ఎంపీడీవోలను అభినందించారు.

**ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి...**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ముఖ్యంగా పిర్యాదుదారులు మళ్ళీ మళ్ళీ తిరగకుండా ఫిర్యాదు పరిష్కారంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, పరిష్కారం అయ్యేలా ఉంటే తక్షణమే పరిష్కారం చేయాలని, లేనట్లయితే ఎందుకు పరిష్కారం కావడం లేదో ఫిర్యాదు దారుకి తెలియజేయవలసిన బాధ్యత



జిల్లా అధికారులపై ఉందని అన్నారు. ఇదే పద్ధతిని డివిజన్, మండల స్థాయిలో సైతం ఫిర్యాదుదారులకు తెలియజేసి ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని అన్నారు. కాగా ఈ సోమవారం 66 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, గృహ నిర్మాణ పిడి రాజకుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## ప్రజాపాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై గొంతెత్తుతున్న ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టి అణిచివేసే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యలను ఎత్తిచూపితే అక్రమ కేసులు, రైతుల సమస్యలు ఎత్తిచూపితే అక్రమ కేసులు, పాలనలో విఫలమై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టుకుంటూ గందరగోళాన్ని రేవంత్ రెడ్డి సృష్టిస్తున్నారని అన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన మీద పట్టు పెంచుకొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవ చేశాడు. ఏడాది కాలంగా ప్రజా పాలన అంటూ బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఏ ఒక్క సంక్షేమ పథకాలను ప్రజలకు సరియైన పద్ధతి లో అందించలేదని చెప్పారు.అన్ని పథకాలకు సబ్ కమిటీలని,వాయిదాలు ప్రకటిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొదలు పెట్టారని అన్నారు.కులగణన పేరుతో కొంతకాలం మభ్య పెట్టారని, దాన్ని ఇప్పుడు మరుగున పడేశారని అన్నారు.బిసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రకటించారాదనీ అన్నారు.రెండు లక్షల రుణ మాఫీ చేయకపోను,నాలుగవ విడుతలో



ప్రకటించిన రుణమాఫీ రైతులకు తమ ఖాతాలో డబ్బులు జమ కాలేదని, రైతులు బ్యాంకుల చుట్టు తిరిగిన సమాధానం చెప్పే వారే కరువైయారని అన్నారు.ఈ పరిస్థితిని గమనించిన ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటేసే పరిస్థితి లేదని అన్నారు. అంతకుముందు భారత మాజీ ప్రధాని ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్ కు సంతాపాన్ని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,గోపగాని శ్రీను,గోపగాని వెంకన్న,కొండగడుపుల వెంకటేష్,వెంకటేష్,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమీత్ షా ను బర్తరఫ్ చేయాలంటూ నల్ల బ్యాడ్జిలతో సిపిఎం నిరసన

**మిర్యాలగూడ, డిసెంబర్ 30,( ప్రజాజ్యోతి ):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత



వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపు ఆలోచనతో రాజ్యాంగాన్ని రచించారని, ఆ రాజ్యాంగం ప్రకారమే కేంద్ర మంత్రి అమిత్ షా పదవిలో కొనసాగుతున్నా ని గుర్తుంచుకోవాలన్నారు. రాజ్యాంగం ఉండడం వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం బతుకుతుందని చెప్పారు. రాజ్యాంగాన్నిరూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశాన్ని మతదేశంగా మార్చేందుకు చూస్తున్నారని అన్ని మతాలు ఉన్న ఈ దేశంలో లౌకిక తత్వం పెంపొందించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీని కోసం ప్రధానమంత్రి జోక్యం చేసుకొని అమిత్ షా తో రాజీనామా చేయించాలని, అవసరమైతే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, రెమిడాల పరుశురాములు,రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, సిపిఎం పట్టణ వన్ టౌన్,టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు,కందుకూరి రమేష్, కోడి రెక్క మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి,గోవర్ధనా, అరుణ, ఊర్మిల, డివై ఎఫ్ ఐ కార్యదర్శి పల్లా బిక్షం,పులమ్మ, రాంచంద్రు, దైద దేవయ్య, యేసు, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

## మందు చిందు వద్దు..మారే సంవత్సరాన్ని "మంచికోసం ఆహ్వానిద్దాం"

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**
నేటి యువత డిసెంబర్ 31 అనగానే తాగాలి తాగి ఊగాలి అనే మనస్తత్వంలోకి వెళ్ళిపోయిందని, ఆ ఆలోచన నుండి పక్కకి వచ్చి నూతన సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో ఆహ్వానించాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ యువతరాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 పేరుతో దేశంలో వేల కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, కొత్త సంవత్సరం అంటే ఖచ్చితంగా తాగాలి అనే విధంగా యువతరం మారిందనీ, కష్టపడి పని చేసి ఒకరు, ఇంట్లో అమ్మానాన్నల్ని ఇబ్బంది పెట్టి ఒకరు, ఇంట్లో దొంగతనం చేసి ఒకరు ఇలా వేల రూపాయలు పెట్టి 31 పేరుతో తాగి తందనాలాడుతున్నారని, మద్యం మత్తు సరిపోక యువత డ్రగ్స్ వైపుకు ప్రయానిస్తుందని, పట్నం నుండి పల్లెటూరు వరకూ డ్రగ్స్ గంజాయి చేరిందని, వీటిపై స్పందించాల్సిన వ్యవస్థ చోద్యం చూస్తుందన్నారు. న్యూఇయర్ రాత్రి పేరుతో మితిమీరొద్దని, అలా కాకుండా యువతరం కొత్త సంవత్సరాన్ని తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎలా మెరుగుపరుచుకోవాలని, సమాజాన్ని ఏ విధంగా మంచి వైపుకి మార్చాలనే ఆలోచనలతో స్వాగతం పలకాలన్నారు. కొందరు మధ్యరాత్రి వరకూ తాగి వాహనాలు నడుపుతూ ఇంటికి వెళ్తున్న సందర్భంలో ప్రమాదాలకు గురై చనిపోతున్న ఘటనలు చూస్తున్నామని, కొద్ది గంటల మత్తు కోసం ఎన్నో ఏండ్ల భవిష్యత్తుని నాశనం చేస్కుంటు కుటుంబాన్ని అంధకారంలోకి నెడుతున్నారని, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని యువత కొత్త సంవత్సరం అంటే మందు చిందులు పక్కకు త్రోసి, ప్రశాంతంగా నూతన సంవత్సరానికి



స్వాగతం పలకాలని కోరారు. అలాగే ప్రభుత్వం యువతరాన్ని కట్టడి చేసే చర్యలు తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కేవలం హైదరాబాద్ ముఖ్య పట్టణాలకే కాకుండా గ్రామాల్లోకి వెళ్లే రోడ్లపై కూడా నిర్వహించాలని, గంజాయి విక్రయం పెరుగుతున్న తరుణంలో దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి క్రయవిక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శివ డిమాండ్ చేశారు.

## గ్రూప్ ఫోర్త్ ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ పుల్కరం గణేష్

### అభినందించిన ఎస్సై జగన్, తోటి కానిస్టేబుళ్ళు

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పుల్కరం గణేష్ గ్రూప్ ఫోర్త్ ఉద్యోగం సాధించడంతో సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రూప్ ఫోర్త్ ఫలితాలు ప్రకటించడంతో కానిస్టేబుల్ పుల్కరం గణేష్ కు నల్లగొండ మున్సిపాలిటీలో అకౌంటెంట్ గా ఉద్యోగం లభించింది. కట్టంగూర్ మండలానికి చెందిన పుల్కరం గణేష్ 2020 లో పోలీసు ఉద్యోగం సాధించాడు. శిక్షణ అనంతరం సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ కు వచ్చాడు. గత మూడేళ్లుగా సంస్థాన్ నారాయణపురం మండల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రూప్ ఫోర్త్ ఉద్యోగం రావడంతో కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి సోమవారం పోలీస్ విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ లో ఎస్సై జగన్, తోటి కానిస్టేబుళ్లు పుల్కరం గణేష్ ను శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అభినందించారు.



## అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి :సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న

**నార్కట్ పల్లి: డిసెంబర్ 30( ప్రజా జ్యోతి):**
అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. సోమవారం నార్కెట్ పల్లి బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను కేంద్ర హౌంమంత్రి అవమానించారన్నారు. అమిత్ షా మాటల్లో అహంకారం, మనువాద దృక్కోణం దాగి ఉన్నాయన్నారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు, పార్లమెంటుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వాఖ్యలను ప్రధాని ఖండించకపోగా సమర్థించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా రూపుమాపే పద్ధతిలో పనిచేస్తోందని



ఆరోపించారు. కార్మికుల పై దళితులపై దాడులు చేస్తున్నారని అన్నారు.దేశంలోయువతకు ఉద్యోగాలు లేక, రైతులకు గిట్టుబాటు ధరల్లేక వేతనాల కోసం కార్మికులు అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజా ఉద్యమాలను పక్కదారి పట్టించడం కోసమేనని అన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతకు అవమానం జరిగిందని అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఆపార్టీ మండల కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, దండు రవి, బొల్లెదు సైదులు,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలి :సిపిఐ(ఎం)డిమాండ్

**నార్కట్ పల్లి: డిసెంబర్ 30( ప్రజా జ్యోతి):** సిపిఐ(ఎం)పార్టీ ఎల్లారెడ్డిగూడెం శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్డు పనులు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ గత మూడునెలల క్రితం సర్వీస్



రోడ్డు పనులు మొదలుపెట్టడం జరిగింది ఈ పనుల పేరుతో అక్కడ ఉన్న వాటర్ లైన్ గాని, డ్రైనేజీ గాని పూర్తిగా తొలగించడం జరిగింది. పనులు మాత్రం నత్తనడక నడుస్తున్నాయి పైప్ లైన్ దెబ్బతినడంతో ఇక్కడ ఉన్న ఇందిమ్మ కాలనీవాసులకు నీళ్లు సరఫరాగాక నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు కాలనీవాసులు సొంత డబ్బులతో నీళ్లు కొనుకోచ్చుకునే పరిస్థితి ఏర్పడుతుంది దీనికి సంబంధించి కాంట్రాక్టు నీళ్ల సరఫరా చేయవలసి ఉన్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదు డ్రైనేజీనీళ్లు రోడ్డు మీద జామై దోమలు, పురుగులు,ఈగలు రావడంతో కాలనీ వాసులకు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు . తక్షణమే కాంట్రాక్టు, గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి సర్వీస్ రోడ్డు,డ్రైనేజీ,వాటర్ లైన్ తొందరగా పూర్తి చేయాలని మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలతో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, అంతటి సత్యనారాయణ, వడ్డేపల్లి యాదయ్య, దండు శంకర్, పట్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు ఏసీపీ రవి కిరణ్ రెడ్డి

**భువనగిరి డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):**
నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి డీజే లకు,పర్మిషన్ లేదు. అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకుంటే కఠిన చర్యలు తప్పవు.రాచకొండ భువనగిరి డివిజన్ ఏసీపీ రవి కిరణ్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజాజ్యోతి దినపత్రిక ప్రతినిధి తో ఏసీపీ మాట్లాడుతూ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని ఒకవేళ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ వారికి దొరికితే వెహికిల్ ను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా ఎవరైనా,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్




ప్రయోగించడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీస్ వారికి సమాధానం అందించాలని కోరారు.అలాగే నూతన సంవత్సర వేడుకల్లో గంజాయి కాని ఇతర డ్రగ్స్ కాని సేవించిన విక్రయించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని శాశ్వతంగా జైల్లో ఉండేటట్లు చేస్తామని అన్నారు.అనంతరం ప్రజలందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే,పక్కాగా నిర్వహించాలి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలనీ, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తక్కువ పనితీరు కనబరచిన మండల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే వేగవంతంతో పాటు నాణ్యత కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ వారీగా పనితీరును మెరుగు పరచి త్వరగా సర్వే పూర్తి చేయాలనీ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలనలు చేయాలని, తక్కువ పనితీరు కనబరచిన ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని సూచించారు. కామారెడ్డి, బిచ్కుంద, నాగిరెడ్డి పేట్, నసురుల్లబాద్, పిట్లం, జుక్కల్, రామారెడ్డి, భిక్నూర్ మండలాల్లో తక్కువ శాతం ఇండ్ల సర్వే జరిగిందని, ఆయా మండలాల్లో వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనీ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనీ ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి అర్జీలను కలెక్టర్ కు సమర్పించడం జరుగుతున్నది. అట్టి ప్రజావాణి ద్వారా సంబంధిత అధికారులు ప్రజల దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (78) దరఖాస్తులు వచ్చాయని, వా టిని పరిశీలించి పరిష్కరించడానికి ఆయా అధికారులకు పంపించడం జరుగుతున్నదని తెలిపారు. భూ సమస్యలు, సదరం సర్టిఫికెట్స్, వ్యక్తిగత సమస్యలు వంటి అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీనీ పరిశీలించిన మాజీ జెడ్పీటిసి తిరుమల గౌడ్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ఆనంద్ భవన్లో సోమవారం పోస్ట్ మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలోఏడుగురు సిబ్బంది ద్వారా సామాజిక పెన్షన్లను ప్రారంభించారు. ఈ పెన్షన్ల కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల్లగౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు పరిశీలించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ట్రస్ట్ భవన్ సిబ్బంది సహకారంతో పంపిణీ కొనసాగుతోంది. పెన్షన్ దారులకు ఆ పంపిణీ కేంద్రం వద్ద తగిన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలసిన బీఆర్ఎస్ నాయకులు

**రెంజల్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏకార్ పాషా ఎమ్మెల్సీ కవితను సోమవారం రోజున మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిశారు. అనంతరం ఎమ్మెల్సీ కవితతో సాటాపూర్ మాజీ సర్పంచ్ ఏకార్ పాషా పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు అయేషా ఫాతిమా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక నివేదిక, వివరాలు వెల్లడించిన ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** (708) ఆస్తి సంబంధిత నేరాలు (38) హత్యలు (35)కిడ్నాప్ (60 ) రేప్ కేసులు (513) రోడ్డు ప్రమాద కేసులు (1441) ఇతర ఐపిసి (561) స్పెషల్ లోకల్ చట్టాల కేసులు కాగా (535) మిస్సింగ్ కేసులు కలవు.

**హెడ్ ఆఫ్ క్రైమ్ 2023 2024**

మర్డర్ 28 37,ఈ సంవత్సరము జరిగిన 37 హత్యలలో (10) కుటుంబ తగాదాలు, (6) వివాహేతర సంబందాలు, (4) ఆస్తి తగాదాలు, (2) భూ తగాదాలు, (2) పాత కక్షలు (1) ప్రేమ వ్యవహారం (1) అకస్మాత్తు సంఘటన వలన జరిగినవి. 35 హత్యకేసులలో నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగినది.నేరస్తులకు తొందరలోనే శిక్షపడే విదముగా అన్ని రకముల చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది.

హెడ్ ఆఫ్ క్రైమ్ 2023 2024 హెచ్ బి బై డే 37 17, హెచ్ బి బై నైట్ 186 191, ఆర్డినరీ తెఫ్ట్ 486 500, మొత్తం 709,708, ఆస్తి సంబందిత నేరాలలో 65 శాతం కేసులను ఛేదించి నేరస్తులను అరెస్ట్ చేసి 53 శాతం సొత్తు ఇప్పటికే స్వాదీనం చేసుకొని బాధితులకు అంధించడం జరిగినది.నేరస్తుల అందరిపై తగిన ఆధారాలతో కోర్ట్ యందు చార్జ్ షీట్ వేయనైనది. వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళా సంబంధిత నేరాలు 2023,2024 361 517,( 12) హత్యలు ( 2) వరకట్న మరణాలు, (61) రేప్ కేసులు (3) గృహ హింస వలన ఆత్మహత్యలు (304) గృహ హింస, ( 103) లైంగిక వేధింపులు (25) కిడ్నాప్ కేసులు కలవు.

డి.ఎస్.పి కార్యాలయాల లో కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధముగా ప్రయత్నిస్తున్నాము. షీ టీం ప్రతి సబ్ డివిజన్ లో చురుకుగా పనిచేస్తూ వెంటనే స్పందిస్తున్నాయి. ఈ సంవత్సరములో 712 అవగాహణ కార్యక్రమాలు, 2094 హాట్ స్పాట్ లను విసిట్ చేయడం జరిగినది. 72 కేసులు చేయడం జరిగినది. స్కూల్ ల యందు చేసిన అవగాహణ కార్యక్రమాల వలన నాగిరెడ్డపేట్, లింగంపేట్, భిక్నూర్, గాంధారి, నిజాంసాగర్, నస్రుల్లబాద్ స్కూల్ ఉపాధ్యాయులపై కేసులు చేయడం జరిగినవి. రోడ్డు ప్రమాద కేసులు నేరము 2023.2024 సంవత్సరంలో పాటల్ మర ణాలు 230258 నాన్ పాటల్ ఈ సంవత్సరము జరిగిన 37 హత్యలలో (10) కుటుంబ తగాదాలు, (6) వివాహేతర సంబందాలు, (4) ఆస్తి తగాదాలు, (2) భూ తగాదాలు, (2) పాత కక్షలు (1) ప్రేమ వ్యవహారం (1) అకస్మాత్తు సంఘటన వలన జరిగినవి.35 హత్యకేసులలో నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగినది. అదేవిదముగా నేరస్తులకు తొందరలోనే శిక్షపడే విదముగా అన్ని రకముల చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది.నేరస్తుల అందరిపై తగిన ఆధారాలతో కోర్ట్ యందు చార్జ్ షీట్ వేయనైనది. వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మహిళా సంబంధిత నేరాలు 2023 2024 ఆపరేషన్ స్మైల్/ ముస్కాన్ ఈ సంవత్సరము జనవరి మరియు జులై నెల ఒకటవ తేదీ నుండి 31 తేదీ వరకు 18 సం. లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న (84) మందిని గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించి తిరిగి వారిని బడిలో చేర్పించడం జరిగినది. 7 కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ముఖ్యమైనవి,దేశ ఆర్థిక వ్యవస్తను దెబ్బతీయాలని, అమాయక ప్రజలను మోసాగించాలని తయారు చేసిన 56 లక్షల 90 వేల విలువ కలిగిన 500 నోట్ల నకిలీ కరెన్సీ ని స్వాదీన పర్చుకొని అందులోని 6 గురు నేరస్థులను వారు ఉపయోగించు సామగ్రి అంతటినీ స్వాదీనం చేసుకోవడం జరిగింది.

**- ప్రస్తుత సమాజములో ముఖ్యమైన 6 విషయములపై సేఫ్టీ** క్లబ్స్ కళాశాలలో ఏర్పాటుచేసి 1000 మంది విద్యార్థులు, తల్లితండ్రులు, ఆద్యాపకుల ఆధ్వర్యములో వారికి కూడా 1. సైబర్ సేఫ్టీ క్లబ్, 2. రోడ్ సేఫ్టీ క్లబ్, 3. ఉమెన్ సేఫ్టీ క్లబ్, 4. యాంటీ ర్యాగింగ్ ఆంటీ డ్రగ్స్ 5. సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్ 6. హెల్త్ అండ్ వెల్నెస్ క్లబ్స్ పై అవగాహణ మరియు ఒకరోజు శిక్షణ ఏర్పాటుచేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడానికి 61 ప్రభుత్వ పాఠశాలలోని 122 మంది విధ్యార్థులులను సెలెక్ట్ చేసి రోడ్ సేఫ్టీ అంబాసిడర్ గా ఎంపిక చేసి అవగాహణ మరియు ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ఆదేవిదముగా హెల్మెట్ తప్పనిసరి అని, రాంగ్ రూట్ నందు, వాహనముల వేగ పరిమితికి మించి వెల్ల రాదు అని అవగాహణ కార్యక్రమాల ద్వారా తెలియపరచడం జరుగుతున్నది. ఆక్రమంగా లింగ నిర్దారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా సభ్యుల అరెస్ట్ పరీక్షలకు ఉపయోగించిన పరికరాలు స్వాదీనం చేసుకోవడం జరిగింది. 4823 HG నుండి SI అధికారుల వరకు ప్రతి నెల ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.బాధితులకు ఏవైనా పిర్యాదులు ఉన్నచో సంబంధిత పై అధికారుల నంబర్లు తెలుపుతూ పోలీసు స్టేషన్ కు వెళ్ళగానే అగుపడే విధముగా బోర్డ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా పోలీసు కార్యాలయ కంప్లేంట్స్ సెల్ నంబర్ -8712686142.2025- సంవత్సరము, రానున్న సంవత్సరములో నేరాలు తగ్గే విధముగా మరియు ప్రజలందరికీ పూర్తి శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అంధించే విధముగా అవసరమగు అన్ని చర్యలు తీసుకుంటాము. ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియచేయడం జరుగుతుంది.కేసులలో (57) ఎన్ హెచ్ - 44 పై, (18)ఎన్.హెచ్ -161 పై, (25) ఎన్ హెచ్ -765-D పై, (35) ఎస్ హెచ్ -11 పై, (51 ) పి ఆర్ రోడ్డుల పై, (64) మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డులపై జరిగినవి.


- ఇదివరకే 205 ఏ ఆర్ టి టీం యొక్క రిపోర్ట్ ల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- తరచూ ప్రమాదాలు జరిగే చోట వేగ పరిమితి తగ్గించుట కొరకు సూచిక బోర్డులను, రంబుల్ స్ట్రిప్ లు ఏర్పాటు చేయడం జరిగినది. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయు వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

సైబర్ క్రైమ్ (సైబర్ నేరాలు) 2023- 2024,

ప్రతి నెల మొదటి బుదవారము జిల్లా లోని అన్ని పోలీసు స్టేషన్ ల యందు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసలకు గురి అయిన 279 మంది బాదితుల యొక్క వెల కట్టలేని విలువైన రూ. 33,14,895.64/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగినది.

## టీఎస్ఎస్ డబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షుడిగా కాదేపురం గంగన్న

**- మండల జర్నలిస్ట్ నుండి రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడి దాకా**



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన కాదేపురం గంగన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీర్కూర్ మండల సామాన్య జర్నలిస్ట్ నుండి రాష్ట్ర స్థాయిలో జర్నలిస్ట్ సంఘానికి అధ్యక్షుడి స్థానానికి ఎదిగారు. బీర్కూర్ మండలంలో ప్రధాన పత్రికలైన ఆంధ్రప్రభ, సూర్య, ప్రజాశక్తి, నమస్తే తెలంగాణ పత్రికలలో మండల స్థాయి విలేకరిగా పనిచేశారు. తదనంతరం నమస్తే తెలంగాణ, దిశ పత్రికలలో బాన్సువాడ ఆర్. సీ ఇంచార్జిగా పనిచేశారు. అదేవిధంగా ప్రస్తుతం ఉదయం దిన పత్రికలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధిగా పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా 2019 లో ఏర్పాటైన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో ఫౌండర్ సభ్యులుగా ఉన్న కాదేపురం గంగన్న ఐదేండ్ల పాటు రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులుగా కొనసాగారు. అయన పనితనాన్ని గుర్తించిన రాష్ట్ర సంఘం అయనను రాష్ట్ర అధ్యక్షునిగా హైదరాబాద్ లోని హోటల్ పద్మినిలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షనీయం. అయన బరంగ్ ఏడ్గి గ్రామంలో 1976 జూన్ 12 వ తేదీన కాదేపురం గంగయ్య - సుందరవ్వ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. అయన విద్యాభ్యాసం బరంగ్ఏడ్గి, వర్ని, నిజామాబాద్ లలో జరిగింది. రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో పుట్టిన అయన ఇప్పటికీ పేదవాడయినప్పటికీ పేద వారికి సహాయం చేయడంలో ముందుంటారు. అదేవిధంగా చిన్నపెద్ద తేడాలేకుండా అందరినీ ఆప్యాయత మాట్లాడేతత్వం ఆయనది. గొడవలు, వివాదాలకు ఆమడ దూరంలో ఉండే ఆయనకు సౌమ్యుడిగా పేరుంది. దళితవాది, అంబేద్కర్ వాదిగా పేరున్న అయన దళితులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో మంచి సంబంధాలు పెట్టుకొని అందరికీ ఆప్తుడిగా ఉంటారాయన. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ను బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు ప్రాధాన్యత కల్పించేందుకు పాటుపడతానన్నారు.

# విద్యార్థులను చైతన్యవంతం చేయండి

**ప్రిన్సిపాల్ ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ అంకిత్**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జూనియర్ కళాశాల స్థాయిలోనే విద్యార్థిని, విద్యార్థులను చదువుతోపాటు, క్రమ శిక్షణ, యాంటీ డ్రగ్స్ పై చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఆయా కళాశాలలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులపైనే ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అంకిత్ అన్నారు. సోమవారం సాయంత్రం నిజామాబాద్ కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు ఇంటర్ బోర్డు సూచించిన మార్గ నిర్దేశకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై చదువు మాత్రమే కాకుండా, వారి భవిష్యత్ పై, సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు చైతన్య పరచాలని అన్నారు. అలాగే విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకుగాను ఎప్పటికప్పుడు వారిని చైతన్యవంతం చేస్తూ, జీవితం పై, భవిష్యత్తుపై అవగాహన కల్పించాలని అన్నారు. దీనికోసం ఇంటర్ బోర్డు సూచించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. మానసికంగా కృంగిపోకుండా, ఆత్మహత్య శరణ్యం అనే దానికి విద్యార్థులను దరి చేరకుండా, ఎప్పటికప్పుడు వారికి మానసిక డాక్టర్ల ద్వారా సమావేశ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే టెలిమానస్ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ఆంటీ డ్రగ్స్ కమిటీ చైర్మన్ డి.ఎస్.పి శ్రీ సోమనాథ్ మాట్లాడుతూ ప్రతి కళాశాలలో విధిగా ప్రిన్సిపాల్ లు మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించ డంతో పాటు వారిని ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ కోల్పోకుండా కళాశాల స్థాయి నుండి ప్రారంభం కావాలని అన్నారు. భవిష్యత్తులో సామాజిక రుగ్మతలను వారిని దరిచేరనీయకుండా ప్రి న్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో ఇంటర్ బోర్డు కమిషనర్ సూచించిన మేరకు అన్ని కళాశాలలో వెంటనే సిలబస్ పూర్తి చేసి ప్రతి కళాశాలలో విద్యార్థులను రానున్న ప్రయోగ పరీక్షలకు, వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయాలని సూచించారు. ప్రతి కళాశాలలో సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి కళాశాలలో ఆంటీ డ్రగ్స్ కమిటీలు, ఆంటీ డ్రగ్ కమిటీ లు ఏర్పాటు చేసి విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని సూచించారు. అలాగే విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకుగాను నెలకొల్పిన టెలిమానస్ 14416 నంబర్ విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఆత్మహత్యల వైపు వారి దృష్టి మరలకుండా వారిని ఎప్పటికప్పుడు చైతన్యం చేయాలని అన్నారు. సైకాలజిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ప్రతి కళాశాల స్థాయిలో ఆంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల మానసిక స్థితిగతులను అంచనా వేసేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల మానసిక. పరిస్థితిని అంచనా వేసి వారికి ఇంటర్ బోర్డు సూచించిన మేరకు మానసికంగా సిద్ధం చేయడానికి తాము అందుబాటులో ఉంటామని డాక్టర్ రవితేజ అ న్నారు.జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు, అఖిలపక్ష గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి




సిపిఎం డిమాండ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు సర్వేలు నిర్వహించటంతో పాటు సంక్రాంతి పండగ తర్వాత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయటానికి 5 లక్షల రూపాయలు కేటాయిస్తామని ప్రకటించటం జరిగిందని. అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు దక్కాలంటే గతంలో టిఆర్ఎస్ అనుసరించిన ఏకపక్ష నిర్ణయం మాదిరిగా కాకుండా లబ్ధిదారుల ఎంపికలు అవకతవకలు జరగకుండా ఉండాలంటే అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు దక్కాలంటే గ్రామాలలో, పట్టణ వార్డులో అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేసి అధికారులను ఎంపిక చేసినప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని అందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు. కటారి రాములు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బినోల గ్రామస్థులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నవిపేట్ మండలం బినోల గ్రామంలో గ్రామస్థులంత కలిసి నిర్మిస్తున్న శ్రీ సింధూర వర సిద్ధి వినాయక గుడి పున:నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని ఆందించలని, ఆ వినాయకుడి ఆలయ నిర్మాణానికి తోడ్పడాలని నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితను మర్యదపూర్వకంగా కలిసిన బినోల గ్రామస్థుడు యేగేష్, ఏమ్మెల్సీ కవిత సానుకులంగా స్పందించి తనవంతు సహయాన్ని ఆలయ నిర్మాణానికి ఆందిస్తానాని హమి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బినోల సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, నరేష్, బ్రహ్మయ్య,కిట్టు,నరేష్,ప్రభు,గిరిష్ ఉన్నారు

## ప్రజావాణికి 105 ఫిర్యాదులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, డిసెంబర్ 30 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాసరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐ నర్సయ్యకు ఉత్తమ ప్రతిభా పురస్కారం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పోలిస్ స్టేషన్ లో ఎస్ఐగా పనిచేస్తున్న నర్సయ్య ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునిత కుంచాల నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారం సొమవారం అందుకున్నారు. ఎస్ఐ నర్సయ్య కోర్టు లిగల్ ఎయిడ్ కేసుల పరిష్కరంలో చూపిన చోరవకు గాను ఉత్తమ ప్రతిభా పురస్కారంను దక్కించుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్ఐ నర్సయ్యను ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## మందు బాబులకు ఎస్సై వెంకట్ రెడ్డి ముందస్తు హెచ్చరిక

* 31ఫస్ట్ రాత్రి హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు
* 31 ఫస్ట్ రాత్రి నాలుగు చోట్ల డ్రంకన్ డ్రైవ్ చెకింగ్
* మనిషి జీవితం రోజుతో ఐపోదు ఇంకా చాలా కాలం ఉంది
* యువత జాగ్రత్తగా నడుచుకోవాలి ఎస్సై వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్సై వెంకట్ రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ప్రజలకు, మందుబాబులకు ముందస్తు హెచ్చరిక జారీ చేశారు. అదే విధంగా 31ఫస్ట్ డిసెంబర్ రాత్రి ఎవరైనా మద్యం సేవించి హద్దు మీరి ప్రవర్తించిన, స్కూల్స్, టెంపుల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా మద్యం తాగినా, రోడ్లపైన కేకులు కట్ చేసుకుంటూ న్యూసెన్స్ ప్రజలకు ఇబ్బంది కలిగించిన, డీజేలు పెట్టీ న్యూసెన్స్ చేసినా, హద్దు మీరి ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 31 ఫస్ట్ రాత్రి మంగళవారం రోజు రాత్రి నాలుగు చోట్ల స్పెషల్ డ్రంకన్ డ్రైవ్ చెకింగ్ చెయ్యడం జరుగుతుందన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తామన్నారు. అలాగే మనిషి జీవితం ఒక్క రోజు తోటి అయిపోదు ఇంకా చాలా కాలం ఉందని గుర్తు చేశారు. అందుకే యువత జాగ్రత్తగా నడుచుకోవాలని ఎస్సై వెంకట్ అన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ఓజేటి ఉపయోగపడుతుంది



**ప్రజా జ్యోతి, దుబ్బాక** విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ఓజేటి ఉపయోగపడుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ అన్నారు దుబ్బాక ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వొకేషనల్ గ్రూపు విద్యార్థులకు కొనసాగుతున్న ఓజేటి (ఆన్ ది జాబ్ ట్రైనింగ్) మంగళవారంతో పూర్తవుతున్నందున ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తో కలిసి విభాగాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఆన్ ది జాబ్ ట్రైనింగ్ విద్యార్థులకు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కళాశాల లెక్చరర్ శివకుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్లో వొకేషనల్ విభాగంలోని గ్రూపులలో విద్యార్థులకు రెండు నెలల పాటు ఓజేటి కార్యక్రమం ఉంటుందన్నారు. ఆయా గ్రూపులకు సంబంధించిన ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో విద్యార్థులకు శిక్షణ ఉంటుందన్నారు. ఫలితంగా ఇంటర్మీడియట్ పూర్తయిన వెంటనే సంబంధిత రంగంలో ఉపాధి అవకాశాలను సులువుగా వెతుక్కోగలిగే విధంగా ఓజేటి ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ హేమరాజ్ సింగ్ మాట్లాడుతూ కళాశాల వొకేషనల్ విద్యార్థులు తమ ఆసుపత్రిలోనే అన్ని విభాగాలలో కంప్యూటర్ వర్క్, అవుట్ పేషంట్, ఎమర్జెన్సీ, ఫార్మసీ, ఎక్స్ రే, మెడికల్ ల్యాబ్ తదితర విభాగాల్లో ఆన్లైన్లో వివరాల నమోదు, ఆసుపత్రి సేవల అంశాలపై శిక్షణ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ సంతోష రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

* ముఖ్యఅతిథిగా ఎస్సై బాలకృష్ణ



**చిన్నకోడూర్,డిసెంబర్30(ప్రజాజ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి.ఈ సందర్భంగా ఎస్సీ ,ఎస్టీ సర్పంచుల ఫోరం జిల్లా కన్వీనర్ తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, ఎస్సై బాలకృష్ణ, మాట్లాడుతూ పౌరుల హక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. హక్కులను ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. మల్లికార్జున్,మాజీ ఉపసర్పంచ్ బొల్లం కుమార్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల పరుశరాములు, బిజెపి పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్, గణేష్, పంచాయతీ కార్యదర్శి కవిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో త్రికుటేశ్వర దేవాలయంలో రామ, శివ లిఖిత యజ్ఞం

**సిద్దిపేట,ప్రజాజ్యోతి:** జిల్లాలోని పుల్లూరు బండ లోని త్రికుటేశ్వర దేవాలయంలో సోమవారం రామ, శివ లిఖిత మహాయజ్ఞం నిర్వ హించారు.శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో దాదాపు 100కు పైగా భక్తులు పాల్గొని రామ, శివ నామాలను లిఖించి, అక్కడే రామకోటి రామరాజు కి అందజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. శృంగేరి పీఠం వారు ఈ మహాయజ్ఞం చేపట్టగా రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, దేవాలయం వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు కర్ణాల బాలకృష్ణ, రామగళ్ళ ప్రసాద్, గొడుగు స్వప్న, బాలమణి, బుధవ్వ, సీతారామ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోండి

### సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరికి విన్నవించిన యువకుడు



**హుస్నాబాద్, డిసెంబరు 30 (ప్రజా జ్యోతి):** జాతీయ రహదారి 765 డిజి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన యువకుడు ఫిర్యాదు చేశాడు. సోమవారం సిద్దిపేట కలెక్టరెట్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసిన యువకుడు ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనులు 2022 సెప్టెంబరులో ప్రారంభం కాగా అప్పటి నుండి రెండేళ్లు గడుస్తున్నా పనుల పట్ల వారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును వివరించారు. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల 2024 మే నెల వరకే 14 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ముల్కనూర్, హుస్నాబాద్, కోహెడ, రాజగోపాల్ రావు పేట పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదైనట్లు తెలిసిందని, ఇదిలా ఉంటే రోడ్డు ప్రమాదంలో వందలాది మందికి గాయాలయ్యాయని ఆరోపించారు. అంతే కాకుండా సముద్రాల గ్రామంలోని ఎస్సి కాలనీలో ఎన్నో ఏండ్ల క్రితం నుండి ఉన్న కల్వర్టును అధికారులు అనాలోచితంగా తొలగించి అక్కడ తిరిగి కల్వర్టు ఏర్పాటు చేయకపోవడంతో ఆ కాలనీ వాసులు చిన్నపాటి వర్షానికి సైతం నీళ్లలో బిక్కు బిక్కు మంటూ జీవించారని వర్షంలో మునిగి పోయిన కాలనీ ఫోటోలను కలెక్టర్ కు చూపించారు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులకు, కాంట్రాక్టరు చెప్పినా పట్టించుకోలేరని తాత్కాలిక పరిష్కారం కోసం సముద్రాల గ్రామ కార్యదర్శి రేగుల తిరుపతి పంచాయతీ సిబ్బందితో రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువలోకి నీటిని మళ్లించాడని కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదన్నారు. సమస్య పరిష్కారం కోసం తీసేసిన కల్వర్టును తిరిగి నిర్మించాలని కలెక్టరు వివరించారు. జాతీయ రహదారి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంట్రాక్టర్ కు చెప్పుకుందామని ఫోన్ చేస్తే వారిపై పరువునష్టం కేసులు వేస్తామని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల తనకు సంబంధించి కారు పాడైపోయి రూ 50వేల వరకు నష్టపోయానని, తన నష్టానికి కారకులైన కాంట్రాక్టర్ తోపా టు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. అయితే యువకుడి ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ జాతీయ రహదారి ఈఈ తో విచారణ జరిపించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ



**చేర్యాల ప్రజాజ్యోతి :** ఎస్ఎఫ్ఐ 55 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా (ఎస్ఎఫ్ఐ) సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా అనంతరం ఎస్ ఎ ఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు దర్శనం రమేష్ బోయిని మల్లేశం వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యరంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు.

ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్,చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డివిజన్ నాయకులు నాయకులు తాడూరి విక్రం గొర్రె మధు మహేష్ అనిల్ ప్రశాంత్ రవీందర్ అఖిల్ సం జు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ ప్రసాదంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

* దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి



**జగదేవపూర్:30డిసెంబర్(ప్రజాజ్యోతి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద వేలం పాటలో దక్కించుకున్న టెండర్ దారులు లడ్డు, పులిహోరలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి అన్నారు.సోమవారం జగదేవపూర్ మండలంలోని కొండపోచమ్మ ఆలయం వద్ద దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటను నిర్వహించారు. గత పది రోజుల క్రితం అధికారులు కొబ్బరికాయలు, ఓడిబియ్యం, దుకాణ సముదాయంలకు, కొబ్బరి ముక్కలు, పూజా సామాగ్రిలకు బహిరంగ వేలం నిర్వహించారు. కాగా లడ్డు, పులిహోర, రెండు షాపులకు టెండర్లు, దేవాలయం ముందు పూల దండలు, ఆలయానికి రంగులు, విద్యుత్ దీపాల అలంకరణ, కిరాణం సప్లైకి గత పది రోజుల క్రితం టెండర్లు నిర్వహించినప్పటికి ఎవరు ముందుకు రాకపోవడంతో సోమవారం అధికారులు వాయిదా పడ్డా టెండర్లను పిలిచారు. ఈ వేలంలో లడ్డు, పులిహోర ను తిగుల్ నర్సాపూర్ కి చెందిన ప్రశాంత్ రూ. 26.30లక్షలకు, దేవాలయం ముందు పూల దండలు అమ్మకానికి అశోక్ రూ.16వేలు, షాపు నెంబర్3ను సత్యనారాయణ రూ.16వేలు, షాపు నెంబర్ 4 ను పోచయ్య 72వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్ స్పెక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ...ఆలయం వద్ద లడ్డు, పులిహోర ను దక్కించుకున్న టెండర్ దారులు నాణ్యత గా తయారు చేసి విక్రయించాలని సూచించారు. లడ్డు పులిహోర లో నాణ్యత పాటించకుంటే డిపాజిట్ రద్దు చేస్తామని తెలిపారు. టెండర్ ద్వారా అమ్మవారికి రూ.27.80లక్షల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. జనవరి 13నుండి అమ్మవారి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయాన్ని రంగులతో అందంగా అలంకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవికుమార్, సినియర్ అసిస్టెంట్ మహేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రజీత రమేష్, సిబ్బంది కనకయ్య, హరి బాబు, మాజీ చైర్మన్ లక్ష్మి నరసింహ రెడ్డి, డైరెక్టర్ లు చెక్కల నరేష్, లింగాల వజ్రమ్మ రఘుపతి తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడం కోసమే పద్య పఠన పోటీలు



* శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి.
* మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో పద్య పఠనం ,
* ఆధ్యాత్మిక అంశాలపై పరీక్ష.
* విజేతలకు ప్రశంసా పత్రాల పంపిణీ.


**కొల్చారం( ప్రజాజ్యోతి )** విద్యార్థుల్లో పఠనాసక్తి రోజురోజుకు తగ్గిపోతుంది అని రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడం కోసం మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనం భాగవత రామాయణ ఇతిహాసాల కు సంబంధించిన అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు మాధవానంద స్వామి తెలిపారు ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో పట్టణ శక్తి పెంపొందడంతోపాటు హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పురాణ ఇతిహాసాలపై అవగాహన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు చెప్పిన వారమవుతామన్నారు . అందుకోసమే మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనము రామాయణ భాగవత ఇతిహాసాలపై స్వల్ప రూప ప్రశ్నలతో పరీక్ష పోటీలు నిర్వహించినట్లు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విజేతలకు పాఠశాల స్థాయిలో ప్రథమ దితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మాధవానంద స్వామి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో, నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి, ప్రముఖ సంస్కృత పండితుడు దోర్బల ప్రభాకర్ శర్మ, కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘ నాయకులు కొండ్లె హనుమంతరెడ్డి మృతి ప్రజలకు తీరని లోటు

* బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

**హుస్నాబాద్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ ప్రాంతంలో దాదాపు 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా రాజకీయ పార్టీ పరంగా ప్రజలకు అనేక సేవలు అందించి అనారోగ్యం తో మరణించడం చాలా బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం పట్టణ కౌన్సిలర్ గోవిందు రవి తోకలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ఆదర్శ హమాలీ కార్మిక సంఘనాకి 30 సంవత్సరాల పాటు గౌరవ అధ్యక్షులుగా పని చేసి కార్మికులకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారంకు కోసం కృషి చేశారని అన్నారు. అదేవిధంగా మండల రెడ్డి జెఏసి గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ రెడ్డిల సమస్యల పరిష్కారంకు కోసం కృషి చేశారని తెలిపారు.

## అంగనవాడీ కేంద్రంలోనే పౌష్టికాహారం



**జగదేవపూర్: 30డిసెంబర్ (ప్రజాజ్యోతి)** అంగనవాడీ కేంద్రాలల్లోనే పౌష్టికాహారం లభిస్తుందని అంగనవాడీ సూపర్ వైజర్ భవానీ, రజిత అన్నారు. సోమవారం జగదేవపూర్ మండలంలో బస్వాపూర్ గ్రామంలో అంగనవాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల్లోనే పిల్లలకు, బాలింతలకు, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందుతుందని వివరించారు. ఆరేళ్ల లోపు పిల్లలను అంగనవాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. చిరుధాన్యాలతో ఆరోగ్యమని వివరించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని వివరించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ అధికారి కిరణ్, అంగనవాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్



**నంగునూరు,ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన నాగిల్ల రాజయ్య ఆ దివారం రోజున మరణించడం జరిగింది విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ కు తెలియజేయడంతో మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ కుల పెద్ద మనుషులు యాదగిరి, రామచంద్రం, హరిబాబు, నరేష్, ఐలయ్య, ప్రశాంత్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు సాయి శ్యామ్ , రాకేష్, చందు, శివ , అఖిల్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి



**ప్రజా జ్యోతి,దుబ్బాక:** రామక్కపేట గ్రామానికి చెందిన అనుముల లింగం వయసు 48 సంవత్సరాలు అనే వ్యక్తి తన వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రక్కనే ఉన్న బావిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడగా నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు, అట్టి విషయంపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలం

*నందన్ గౌడ్



**గజ్వేల్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)** ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకుడు నందన్ గౌడ్ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నందన్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను మోసం చేశారని, మహిళలకు నెల నెలా 2500 ఇస్తా అని, ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం, కౌలు రైతులకు భరోసా ఇలాంటి ఎన్నో పథకాలను ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసపుచ్చుతూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సంవత్సర పరిపాలన లో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన కొనసాగించాలని అన్నారు.

## గేటుకు తాళం.. విద్యార్థులు నిరసన



**జగదేవపూర్:30డిసెంబర్(ప్రజాజ్యోతి)** మా టీచర్లన్ మాకే పంపండి వేరే టీచర్లు మాకు వద్దు అంటూ జగదేవపూర్ లోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో పాఠశాలలో విద్యాబోధన ఆగిపోయింది. సోమవారం ఎంఈఓ మాధవరెడ్డి ఇద్దరు ఉపాధ్యాయులను కేజీబీవీకి పంపించారు. అక్కడ విద్యార్థులు పాఠశాల లోనికి రాకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు అడ్డుకున్న తర్వాత పాఠశాల ప్రత్యేక అధికారి జోక్యంతో పాఠశాల లోనికి రాణించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్య భోదన నిర్వహించారు. సాయంత్రం తిరిగి వెళ్లే క్రమంలో విద్యార్థులు ఉపాద్యాయులను బయటకు వెళ్లకుండా గేటు తాళం వేసి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాలకు మాకు చదువు చెప్పే ఉపాద్యాయులనే పంపించాలని కోరారు. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులనుమా పాఠశాలకు పంపిచోద్దని తెలిపారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**కొడిమ్యాల,డిసెంబర్ 30,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పోనగంటి రమణ చారి,ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శిగా నాగభూషణం, కార్యదర్శిగా కిషోర్,కోశాధికారిగా జగన్,సలహదారులుగా నందు,లక్ష్మీనారాయణ,బ్రహ్మం ఎన్నికయ్యారు.సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సాయం

**ఫేస్ బుక్ పోస్ట్ కు స్పందించిన 2.50 లక్షలు విరాళాలు అందజేసిన దాతలు**

**-సమాజ సేవకుడు రేణికుంట రమేష్**

**ధర్మపురి (డిసెంబర్ 30)ప్రజా జ్యోతి :**
పేద విద్యార్థులకు సాయం అందించాలని సమాజ సేవకుడు రేణికుంట రమేష్ డిసెంబర్ 3వ



తేదిన పెట్టిన ఫేస్ బుక్ పోస్ట్ కు స్పందించిన దాతలు 2.50 లక్షలు విరాళాలు అందించారు.వివిధ మండలాల పాఠశాలకు చెందిన పేద విద్యార్థుల్లో 50 మందికి ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేయించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్, ఎంఈఓ ఉదయ్ కుమార్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శుభాకార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రావులపల్లి వెంకటరమణ, శ్రీ కృష్ణ ఫౌండేషన్ నిర్వాహకుడు ఓగుల అజయ్, సత్యసాయి అభ్యాసం సభ్యులు ఎర్ర సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ న్యాయవాదుల మద్దతు కోరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్

**ధర్మపురి (డిసెంబర్ 30)ప్రజా జ్యోతి :**
సీనియర్ న్యాయవాది, కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు,మాజీ మేయర్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్ సోమవారం ధర్మపురి బార్



అసోసియేషన్ న్యాయవాదుల మద్దతు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రౌత్ రాజేష్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షులు. రామడుగు రాజేష్, ప్రధాన కార్యదర్శి బందెల రమేష్,ఇమ్మడి శ్రీనివాస్,బతిని ఇంద్రకరణ్, పొలంపెల్లి లక్ష్మణ్,రావుల సరిత ఓరుగంటి చంద్రశేఖర్, కస్తూరి శరత్,కలమడుగు కీర్తి, సాయి శ్రీ రమ్య,రవి రాజు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కుమారునితో కలిసి స్వామివార్లను దర్శించుకొన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్

**ధర్మపురి (డిసెంబర్ 30)ప్రజా జ్యోతి :** సోమవారం రోజు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు,అనుబంధ దేవాలయం లలో గల స్వామివార్లను స్థానిక శాసనసభ్యులు





ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ వారి కుమారునితో కలిసి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి దేవస్థానం పక్షాన స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నరసింహ మూర్తి,సిబ్బంది పాల్గొన్నారు.

## నూకపెల్లి సరస్వతీ మాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు



**జగిత్యాల రూరల్ ,డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:**
జగిత్యాల మండలంలోని నూకపెల్లి అర్బన్ కాలనిలోని సరస్వతీ మాత ఆలయంలో మూల నక్షత్రము ను పురస్కరించుకుని అమ్మవారి మూల విరాట్ కి ప్రత్యేకమైన పూజలు చేసి అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు దర్శనం ఇచ్చారు మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో హెూమం నిర్వహలు చేశారు అలాగే జగిత్యాల ,మాల్యాల లలకు చెందిన అయ్యప్ప భక్తులచే భజన కార్యక్రమము లను నిర్వహించారు.పూజలు అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు అలాగే విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాదంను ఏర్పటు చేశారు ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు ,భక్తులు పాల్గొని విజయవంతం చేశారు

# జాతీయ రహదారి విస్తరణ గురించి నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 30,ప్రజా జ్యోతి:**
నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్ వారి కార్యాలయం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జాతీయ



రహదారి ఎంహెచ్ 63 తెలంగాణ రాష్ట్రంలోని నిజాంబాద్ నుండి ధర్మపురి రోడ్డు జగదల్పూర్ వరకు ఇది జగిత్యాల్ పట్టణం యావర్ రోడ్డు నుండి వెళ్తుందని,జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిందనీ ట్రాఫిక్ రద్దీ వేగంగా పెరిగిందని, ప్రధానంగా జగిత్యాల పట్టణానికి ఆనుకుని ఉన్న చల్గల్ గ్రామం నుండి అనంతారం వరకు రహదారి ట్రాఫిక్తో ఉంటుందనీ మరియు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ మరిన్ని ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి రొడ్డును విస్తరించాల్సిన అవసరం ఉందనీ ఇటీవల చల్గల్ నుండి జగిత్యాల పట్టణం వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు పనులను పూర్తి చేయటం జరిగిందనీ రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, జాతీయ రహదారి 63లో జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేసి, పట్టణ ట్రాఫిక్ భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి పరిశీలించి, మంజూరు చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందజేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇటీవల నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కలిసి జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న రహదారిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని వినతి పత్రాన్ని అందజేయగా స్పందించిన ఎంపి జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసిజగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని కోరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎంపి అరవింద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ

**సుల్తానాబాద్,డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి ):**
కరీంనగర్ లో విశ్వం ఎడ్యూటేక్,గామా అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటీల్లో







సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి సుమారు 18 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హాజరవ్వగా ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ జూనియర్ కేటగిరీలో మొదటి బహుమతి, కే మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతితో పాటు ప్రశంస పత్రం..మరో నలుగురు జి సంజన, టి స్మితిక, కృతిక, రితిక ప్రోత్సాహ బహుమతులు సాధించారు. అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా పోచమ్మ యూత్

**ముస్తాబాద్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పర్స రాజు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేసిన పోచమ్మ యూత్ సభ్యులు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పోచమ్మ యూత్ సభ్యులు కోరారు.ఇంకా ఎవరైనా నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళు ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే తోచినంత సహాయం చేస్తామని పోచమ్మ యూత్ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





## రేవెల్లి-దేశాయిపేట బ్రిడ్జిని బాగు చేయండి

**చొప్పదండి, డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి):**
రేవెల్లి, రాగంపేట, దేశాయిపేట గ్రామాలకు ఉపయోగపడే రేవల్లి - దేశాయి పేట బ్రిడ్జికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వర్షాలు, వరదల కారణంగా బ్రిడ్జికి ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి రోడ్డు దెబ్బతిన్నదని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని వాపోయారు. మూడు గ్రామాల ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే తగిన మరమ్మతులు చేపట్టాలని కోరారు.

# తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపై నిషేధాజ్ఞలు

**నేడు తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపైకి వెళ్ళుట నిషేధం**

**పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి**

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 30,ప్రజాజ్యోతి,**
కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31న తీగల వంతెన,మానేరు డ్యామ్ కట్టపై వెళ్లుటకు నిషేధాజ్ఞలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,డిసెంబర్ 31 నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు.దానిలో భాగంగా నేడు మంగళవారం సాయంత్రం 06:00 గంటల నుండి జనవరి 01వ తేదీ బుధవారం ఉదయం 05:00 గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన,లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు.అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని,డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు.బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జనసమూహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా,ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు,ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.



# ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయాలని బండికి వినతి

**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 30,ప్రజాజ్యోతి,**
కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కృషి చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు సోమవారం కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ లో వేల మంది కార్మికులు, ఈఎస్ఐ కార్డుదారులు ఉన్నారని,ఆసుపత్రి ఏర్పాటు తో కార్మికులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో కి వస్తాయని,ఇది కార్మికులకు ఎంతో ప్రయోజనకారంగా ఉంటుందని వివరించారు.తక్షణం కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు మంత్రిని కోరారు,ఈ కార్యక్రమం లో బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నక్క అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల పోలీస్ స్టేషన్ కు బారికెట్స్ అందజేత

**జగిత్యాల, క్రైం డిసెంబర్30, ప్రజా జ్యోతి**
జగిత్యాల పోలీస్ స్టేషన్ కు 10 బారికెట్స్ లను క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారు రూరల్ పోలీస్ స్టేషన్ %ూ×% సదకర్ కు అందజేశారు. జగిత్యాల క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్





ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రమాద హెచ్చరికల నిమిత్తం హనుమకొండ డివిజన్, ఏపీ టీఎస్ జోన్ వారి సౌజన్యంతో అందజేయడం జరిగిందని డెవిజినల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా %ూ×% మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు అందించిన బ్యారికేడ్లు ఎంతో ఉపయోగపడతాయని, వాటి నాణ్యత కూడా బాగుంది అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో , క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు ఏరియా మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ అంకూష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

**చొప్పదండి, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి):**
విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించి,సబ్జెక్ట్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకై ప్రతి సంవత్సరం సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను స్థానిక ఎమ్మార్సీలో నిర్వహించారు. ఫోరం బాధ్యులు ముల్కల కుమార్,ఎం శ్రీనివాస్,ఆర్



శ్రీనివాస్,ఎస్ అంజయ్య, కనకయ్య,సావిత్రి,పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు ప్రభుత్వ పాఠశాలల నుండి జి నవీన(జెడ్పిహెచ్ఎస్ రాగంపేట),ఎస్ సాత్విక్(జడ్పీహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి),ఆర్ సిద్ధార్థ (జెడ్పి హెచ్ఎస్ గుమ్లాపూర్),రెసిడెన్షియల్ స్కూళ్ల నుండి ఆర్ శ్రీవాణి (కేజీబీవీ),ఎస్ శరణ్య (మోడల్ స్కూల్) లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత సత్పౌరులుగా తీర్చిదిద్దడానికి,పౌరుల సామాజిక జీవన వికాసానికి సాంఘిక శాస్త్రం తోడ్పడుతుందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని నెలకొల్పడంలో,దేశ ఐక్యతను సాధించి సమైక్యతను పరిరక్షించడంలో,ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించడంలో సాంఘిక శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు.సోషల్ ఉపాధ్యాయుల పాత్ర అనితర సాధ్యమైందనీ, వెలకట్టలేనిదన్నారు.

## సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**చొప్పదండి ,డిసెంబర్ 30 ( ప్రజాజ్యోతి):**
ఈనెల 31 వ తేదీ నుండి తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సిఎం కప్ నెట్ బాల్ (సీనియర్స్) టోర్నమెంట్ కు చొప్పదండి విద్యార్థులు ఎంపికయ్యారు.
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సి హెచ్. కృష్ణ (8 వ తరగతి), టి. తరుణ్ కుమార్ (ఎనిమిదవ తరగతి) ఎంపికైనారని పాఠశాల



ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల 18వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. సిఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

## కస్తూరిబా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**బంధారపు అజయ్ కుమార్ గౌడ్**

**చొప్పదండి, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి):**
గత 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం ఇంచార్జ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న దృశ్య విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన చొరవ చూపాలన్నారు. గత 20 రోజులుగా విద్యార్థులు చదువు, భోజనం విషయంలో ఇక్కట్ల పాలవుతున్నారన్నారు.



కస్తూరిబాలో ప్రిన్సిపాల్ స్థాయిలో ఉన్నవారికే 30 వేల రూపాయలు జీతం ఉంటే వాళ్ళు ఎలా నెగ్గుకు వస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు దృశ్య రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అజయ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఆయన వెంట మండల బి ఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు నరేష్ రావణ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు పొరండ్ల నితీష్ ఉన్నారు.

## మాలలు ఉద్యమానికి సిద్ధం కండి

మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్

**అశ్వాపురం/ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**



భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి చర్యలను అంబేద్కర్ వాదులైన మాలలు ఉపేక్షించ బోరని పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ అన్నారు.సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం అశ్వాపురం మండలం కాల్వ బజార్లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారు. ఆ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరగబోతుందని దీనిని ఎదుర్కోవటానికి మనమంతా ఒక్కటై సిద్ధంగా ఉండాలని రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల జన సమితి నాయకులు జూపల్లి ధ్రువ కుమార్. చెట్టి మనోజ్, కరకపెల్లి డేవిడ్, చెట్టి మల్లేష్, బత్తుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా దేవీలాల్ నాయక్ నియామకం

**కొత్తగూడెం కలెక్టరేట్/ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**
కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పాండురంగపురానికి చెందిన దేవీలాల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఎస్టీ సెల్ భద్రాద్రి



జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి అందజేశారు. ఈ సందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ.. గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చాలా చురుకుగా పనిచేయడం జరిగిందని, అదేవిధంగా గతంలో టీపీసీసీగా రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతుల పక్షనా, నిరుద్యోగుల పక్షనా, విద్యార్థుల పక్షనా, రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు చేయడం జరిగిందని దాని ఫలితంగానే ఇవాళ తనకు ఈ పదవి దక్కిందని తెలియజేశారు. ఈ పదవి తనపై ఎంతో బాధ్యతను పెంచిందని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాడానికి ఆహర్నిశలు కష్టపతానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, వైరా నియోజకవర్గం శాసనసభ్యులు రాందాస్ నాయక్, పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి లకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన సంవత్సర వేడుకలు శృతిమించితే కఠిన చర్యలు: సీఐ కిరణ్

**సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.**
నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా ఆనందంగా జరుపుకోవాలి అని, ప్రజల శాంతి, భద్రతలు దృష్టిలో పెట్టుకొని వేడుకలు నిర్వహించుకోవాలని,ఎట్టి పరిస్థితిలోనూ



ప్రజలకు ఇబ్బంది పడే అసౌకర్యాలు కలుగ చేయవద్దు అని, తాగి వాహనాలు నడపవద్దు అని, వేడుకలను రాత్రి ఒంటి గంటలోపు ముగించాలని, అధిక శబ్దంతో ఫైర్ క్రాకర్స్ పాటలు ఉపయోగించవద్దని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రత కాపాడుకోవాలని, ప్రైవేటు వేడుకల నిర్వహణలో చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఎవరైనా శృతి మించితే కఠిన చర్యలు ఉంటాయని, రాత్రి మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా ఉంటాయని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న 100కు కాల్ చేసి విషయం తెలియజేయాలని కోరారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన



జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణ వైపు అడుగులు ..

## సింగరేణి విస్తరణకు ప్రణాళిక బద్ధమైన పునాదులు వేస్తాం



- సంస్థ వ్యాపార విస్తరణకు ప్రణాళికలు
- థర్మల్, సోలార్ విద్యుత్ రంగంలో సరిపడా అనుభవం
- పర్యావరణహితానికై అధిక చొరవ
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త గనుల ప్రారంభం
- సింగరేణి వృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ సీఎండి కసరత్తులు
- కార్మికుల సంక్షేమమే మా ప్రధాన ఎజెండా

ప్రజాజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో సింగరేణి డైరెక్టర్ (పా), పి పి జి.వెంకటేశ్వర రెడ్డి

సాంప్రదాయ బొగ్గు తవ్వకాలకే పరిమితమైన సింగరేణిని ఇతర వ్యాపార రంగాలలో విస్తరించేందుకు ప్రణాళిక బద్ధమైన పునాదులను ఏర్పాటు చేస్తామని సంస్థ డైరెక్టర్ (పా), ప్రాజెక్ట్, ప్లానింగ్ జి. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజాజ్యోతి తో ముచ్చటించిన ఆయన పలు అంశాలను వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్ కు అనుగుణంగా సంస్థ బొగ్గు తవ్వకాలతో పాటు ఇతర వ్యాపార విస్తరణ వైపు అడుగులు వేయాల్సిన అవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. అందులో ప్రధానంగా పర్యావరణ అనుకూల విద్యుత్తు ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం అన్వేషిస్తు అమలుపరుస్తున్న అభ్యున్నత మార్గాలను సింగరేణి అనుసరిస్తుందని అన్నారు. ఇప్పటికే థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో సరిపడా సమర్థతను సాధించామని.., విండ్, పంపడ్ స్టోరేజ్, కార్బన్డయాక్సైడ్ వాయువు నుంచి మిథనల్ ఉత్పత్తి, సోలార్ విద్యుత్ ను బ్యాటరీ స్టోరేజ్ గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):**
కంపెనీ పారిశ్రామిక విభాగంలో కార్బన్ దయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించేందుకు "క్లీన్ ఎనర్జీ" వాడకమును ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ చర్యలు పర్యావరణానికి హానికరం కాకుండా స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తికి దోహదపడతాయని ఆశ భావం వ్యక్తపరిచారు. వాటికి అనుగుణంగా ప్రణాళిక బద్ధమైన నిర్ణయాలను తీసుకొని బలమైన పునాదులు ఏర్పాటు చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. సింగరేణిలో మహిళ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రెండు గనులను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు. ఇలా ఏర్పాటు చేయడం ద్వారా మహిళ ఉద్యోగులలో శక్తి, సామర్థ్యాన్ని పెంచడంతోపాటు పోటీ తత్వాన్ని కూడా నెలకొల్పవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదవడంతో ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యానికి వెనుకంజులో ఉన్నామని, రాబోయే మూడు నెలలలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ లక్ష్యాన్ని చేరువవుతామన్నారు. సుమారు 34 రోజులపాటు ఓపెన్ కాస్ట్ గనులలో ఉత్పత్తి పూర్తిగా తగ్గిందన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమం విషయంలో సింగరేణి ఎప్పుడు వెనకడుగు వెయ్యదని అన్నారు. ఆసుపత్రి విభాగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తో పాటు క్యాతలాబ్ పనులు కూడా శరవేగంగా నడుస్తున్నాయన్నారు. కొత్త గనుల అనుమతులు కొంత కలవరబెడుతున్నాయని, వచ్చే ఆర్థిక సంవత్సరం తొలినాళ్లలో నైని, వీకే 7, జేకే ఓసీలలో తవ్వకాలు మొదలు పెడతామని ధీమా వ్యక్తం చేశారు. సంస్థ వ్యాపార విస్తరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, మా సీఎండీ బృందం సైతం దీని కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఉద్యోగులకి పదోన్నతులు, బదిలీలు సమయానుసారం చేస్తున్నామన్నారు. కార్మికులు అధికంగా కష్టపడే తత్వాన్ని కోల్పోతున్నారని, దీనివల్ల సంస్థ మనుగడకే ముప్పు వాటిల్లనే పరిస్థితి ఎదురవుతోందని కలవర చెందారు. ఈ ధోరణిని ఉద్యోగులు మార్చుకొని ఉన్నచోటే కష్టించి పనిచేస్తూ.. సంస్థను అభివృద్ధి పథంలో నడిపియాలని కోరారు. మా సంస్థ అధికారులు నిరంతరం సింగరేణి అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక సమర్థత, వాతావరణ సమరస్యతపై అధికంగా దృష్టి సారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి

**టేకులపల్లి/డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి) :**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, లేదంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనను భర్తరఫ్ చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా టేకులపల్లి లో నిరసన కార్యక్రమం తెలియజేయడం



జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హోం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరచడం దేశ రాజకీయ వ్యవస్థను తెలియజేస్తుందని దేశంలో బిజెపి పోకడలను విషదీకరిస్తుందని అన్నారు. అమిత మాట వెనక బిజెపి మత రాజకీయాలు దాగి ఉన్నాయని దేశ ప్రజానీకం అర్థం చేసుకోవాలని వారు కోరారు. అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచి తను నిజస్వరూపాన్ని చాటుకున్నాడని అన్నారు అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని తన కేంద్ర హోం మంత్రి శాఖకు రాజీనామా చేసి నిజాయితీని చాటుకోవాలని హితువు పలికారు. లేనియెడల బిజెపి తన రాజకీయ విధానమేమిటో దేశ ప్రజలు మేధావులు ఆలోచిస్తారని ఆ తదుపరి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అమిత్ షా వైఖరికి వ్యతిరేకంగా దేశ ప్రజానీకం మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చంద్రన్న వర్గం బానోత్ ఉక్లా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, గుగులోతు రామచందర్, ఎట్టి నరసింహారావు, మాజీ సర్పంచ్ భూక్య కిరియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్/ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన రాజుల సరోజిని రాజుల వెంకటేశ్వర్లు తన భర్త గుండె నొప్పితో చనిపోయారని సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో ఉంటూ కిరాయి కట్టలేక కుటుంబం గడవడం కష్టంగా మారిందని పెన్షన్ కూడా రావడం లేదని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం హౌసింగ్ డిపార్ట్మెంట్ కు ఎండార్స్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాజులరాజాం బస్తి కి చెందిన మహేష్ శంకర్ కూలి పని చేసుకుని జీవిస్తున్నానని చాలీచాలని కూలీతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తన భార్య చనిపోయిందని తనకు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేశారు.
చంద్రుగొండ మండలం తోకల గూడెం గ్రామానికి చెందిన బురుగు రామారావు తాను ఉపాధ్యాయ వృత్తికి సంబంధించి బిఈడి కోర్సు పూర్తి చేసి దీనికి సంబంధించిన ప్రిపరేషన్ లో ఉన్నానని ఆర్థిక ఇబ్బందుల వలన నేను ఏదైనా ఉపాధిని పొందాలనుకుంటున్నానని అందుకొరకు చంద్రుగొండ మండల పరిధిలో గల విద్యా సంస్థల్లో ఏదైనా ఉపాధిని కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు. మణుగూరుకు చెందిన మాదాసు రిషిత తాను పదో తరగతి వరకు చదివి ఉన్నానని తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తనకంటూ



ఎవరూ లేక ఒంటరిగా జీవనం సాగిస్తూ చాలా దీనమైన పరిస్థితిలో ఉన్నానని తన పరిస్థితిని ఆలోచించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురుకులాల్లో హాస్టల్లో ఖాళీగా ఉన్న కుక్/ వాచ్మెన్ పోస్టులలో ఏదైనా ఒకటి ఇప్పించగలరని ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పశువులు విచ్చలవిడిగా రోడ్లమీద, పంట పొలాల్లో పంటను నాశనం చేస్తున్నాయని, రహదారులు వెంట వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని మున్సిపాలిటీ పరిధిలో బందెల దొడ్డి నిర్వహణ చేపట్టాల్సిందిగా స్థానికులు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్ మణుగూరుకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర పశు వైద్య శిబిరం విజయవంతం

**కల్లూరు డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డా.కె.మమత



ప్రారంభించారు.ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స చేసినట్లు,56 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.మమత మాట్లాడుతూ చలికాలం ప్రారంభమైందున గేదెలు ఎక్కువగా ఎదకు వస్తాయని,పశువులు ఎదకు వచ్చినప్పుడు అరవడం,బెదురుగా చూడడం,చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం లాంటివి చేస్తాయని,పాడిరైతులు సకాలంలో ఎదను గుర్తించి సమీప పశువైద్యశాలలో గాని గోపాల మిత్రులచే గాని కృత్రిమగర్భధారణ చేయించాలని తద్వారా మేలుజాతి పశు సంతతిని పొందవచ్చునని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలోని వీఎల్ఓ శ్రీనివాసరావు,గోపాలమిత్ర సూపర్వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు,నాగిరెడ్డి,ఖమ్మంపాటి అప్పారావు కృష్ణ ప్రసాద్,బి వెంకటేశ్వర్లు,పి వెంకటేశ్వర్లు విజయ్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన కొనకళ్ళ సుధా

**సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి:**
పట్టణంలోని గుడిపాడు రోడ్లో గల వృద్ధ వితంతువులకు,అనువంశిక వైద్యురాలు కొనకళ్ళ సుధా సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేస్తూ, నూతన



సంవత్సరానికి స్వాగతం పలుకుదామని కొంతమంది కి ఈ చీరలు పంపిణీ చేశానని, నిరుపేదలకు సేవ చేసేటప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందని, ఇలా కొన్ని సంవత్సరాలు నుండి సుధా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు.

## సాయిస్ఫూర్తిలో క్యాంపస్ రిక్రూట్ మెంట్


**సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.**
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల లో డ్రీమ్ డెవ్ టెక్నాలజీస్ హైదరాబాద్ వారిచే సోమవారం



క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ కు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు,ఎంబీఏ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు మొత్తం 90 మంది హాజరై నట్లు,కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.ఎన్.వి కృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలు టెక్నికల్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ ఇంటర్వ్యూల ద్వారా 10మంది విద్యార్థులను ఎంపిక చేయటం జరిగింది. ఈ విద్యార్థులు వారి విద్యా అర్హతలు పూర్తయిన వెంటనే ఉద్యోగాల్లో జాయిన్ అవ్వవచ్చు,అని మేనేజింగ్ డైరెక్టర్,హెచ్ ఆర్ లు తెలియజేశారు. వీరికి నెలకి వేతనం 21,500 రూపాయలు గా నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నం మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉద్యోగాలు వాటి అంతటికీ అవే వస్తాయి అని, ఈ రిక్రూట్మెంట్లో విద్యార్థులు అవగాహన పెంచుకొని, కంపెనీ ఆఫర్లను అందిపుచ్చుకోవాలని సూచించారు.10 మంది ఉద్యోగాలు అర్హత సాధించడం పట్ల,కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రాజ్యసభ సభ్యులు, హైడ్రోఫార్మస్యూటికల్స్ కంపెనీ అధినేత డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ బండి అన్విద ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి:**
పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.



కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం కనుమతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ఇంటి నిర్మాణ స్థలములో సీసీ రోడ్డు నిర్మాణం గత ఆరు నెలల క్రితం చేపట్టగా, సిసి రోడ్డును నిర్మాణ పనులను ఆపి కోర్టును ఆశ్రయించారు. కోర్టులో వివాదం ఉండగా, కొందరు రాజకీయ నాయకులు సోమవారం రోడ్డు నిర్మాణ పనులు చేయగా,మనస్థాపానికి గురైన శ్రీనివాస్ రెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరస్థితి విషమించటంతో, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## కూలి కోసం వెళ్లిన మహిళ అదృశ్యం



కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 30
కూలి పనికి వెళ్లి మహిళా అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని శేరితాండ గ్రామపంచాయతీలో సోమవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శేరితండ గ్రామపంచాయతీకి చెందిన కేతావత్ మనీ 36 సం, శనివారం రోజున కూలి పని కోసం గుమ్మడిదల వెళ్తానని భర్త రాజుతో చెప్పగా శేరి తండా నుండి రాజు మనీని కౌడిపల్లి బస్టాండు లో వదిలిపెట్టి వెళ్ళాడు శనివారం సాయంత్రం 6 గంటలకు కౌడిపల్లి బస్టాండుకు మని ని తీసుకుపోవడానికి రాగా రాత్రి 11 గంటల వరకు కూలికి వెళ్లిన మనీ రాలేదు రాజు రాత్రి ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం 9 గంటలకు గుమ్మడిద ల వెళ్లి అక్కడ పనికి వెళ్లిన కూలీలను విచారించగా మనీ ఉదయం 9 గంటలకు కనిపించిందని తరువాత మధ్యాహ్నం మూడు గంటలకు కళ్ళు దుకాణంలో కనిపించిందని కూలీలు తెలిపారు రాజు గుమ్మడిదల పోలీస్ స్టేషన్లో సిసి కెమెరాలో చూడగా మనీ ఆచూకీ తెలియలేదు బంధువులకు సమాచారం ఇచ్చినప్పటికీ మనీ ఆచూకీ తెలియలేదు సోమవారం రోజున మనీ భర్త కేతావత్ రాజు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి )
డిసెంబర్ -30 :ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను



స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (72) ఆర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ధరణి -18, పింఛన్లు-04, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు-18, రుణమాఫీ 07- ఇతర సమస్యలు 25 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో కరీంనగర్ గోడ ప్రతి ఆవిష్కరణ

**- జనవరి 10 న జరిగే డీజేఎఫ్ జాతీయ మహాసభను జయప్రదం చేయండి : డీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్**

పెద్దపల్లి (ప్రజాజ్యోతి )
జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కోల శ్రీనివాస్ పిలుపుమేరకు డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా



కేంద్రంలో సోమవారం పెద్దపెల్లి జిల్లా డిజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో చలో కరీంనగర్ గోడ ప్రతిని ఆవిష్కరించడం జరిగిందని కల్లేపల్లి కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి కుమార్ మాట్లాడుతూ... డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ విలేకరుల హక్కుల కోసం, విలేకరులకు ప్రభుత్వం నుండి రావలసిన ఉచిత విద్య, వైద్యం అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అందించాలి అనే నినాదంతో జనవరి 10వ తేదీ నాడు ఉద్యమాల పోరుగడ్డ మన కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డిజెఎఫ్ జర్నలిస్టుల రాష్ట్ర మహాసభ సమావేశానికి జాతీయ, రాష్ట్ర వివిధ జిల్లాల విలేకరులు సమావేశంనకు హాజరు అయ్యి ,విలేకరుల హక్కుల కోసమే ప్రతి నిమిషం పోరాటం చేస్తున్న డిజెఎఫ్ నిర్వహించే సమావేశంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, జయ కుమార్, శ్రీనివాస్, రాజేశం, శ్యామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో 'మైన్ డైమండ్ ఫెస్టివల్' ప్రారంభం

సోమాజిగూడ,డిసెంబర్30(ప్రజాజ్యోతి) : ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, 'మైన్ డైమండ్ ఫెస్టివల్' ను ఆవిష్కరించిందని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలబార్ ప్రత్యేక బ్రాండ్ 'మైన్' డైమండ్స్ నుండి అత్యుత్తమ వజ్రాభరణాలను ప్రదర్శించే ఈ ఫెస్టివల్, 2024 డిసెంబర్ 7 నుండి 2025 జనవరి 12 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూముల్లో నిర్వహించబడుతుందని అన్నారు. 'మైన్ డైమండ్ ఫెస్టివల్' సందర్భంగా, వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపును ఆస్వాదించడానికి మరియు పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై 100% మార్పిడి విలువను పొందడానికి వినియోగదారులకు ప్రత్యేక అవకాశాన్ని పొందుతారని అన్నారు.అనంతరం మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ 'చక్కదనం మరియు ప్రత్యేకత రూపుదిద్దుకున్న ఆభరణాలను అందించడం కోసం అచంచలమైన మా ప్రయత్నంలో భాగంగా, మా వజ్రాభరణాల సేకరణల యొక్క అసమానమైన వైభవాన్ని ఆస్వాదించడానికి మా కష్టమర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించబడిన ఈ ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, ప్రేమ నిబద్ధత మరియు మరపురాని సుమధుర క్షణాలను అందిస్తాన్నారు.




## సామాన్య కార్యకర్తలు నాయకులుగా ఎదిగెందుకు చక్కని వేదిక భారతీయ జనతా పార్టీ

### -సంస్థాగత ఎన్నికల సమాయత్త సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాదెండ్ల రవీందర్

అందోలు, డిసెంబర్30 (ప్రజాజ్యోతి):
రాజకీయంగా ఎదగడానికి ధనబలం కాపీరైట్ కాదని సేవాగుణం, నాయకత్వ లక్షణాల కలబోత కలిగిన సామాన్య కార్యకర్తలు నాయకులుగా ఎదిగెందుకు చక్కని వేదిక భారతీయ జనతా పార్టీ అని, సంస్థాగత ఎన్నికల సమాయత్త సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాదెండ్ల రవీందర్ అన్నారు. అందోలు మండలం రాంసాన్ పల్లిలో పార్టీ మండల అధ్యక్షులు శివచందర్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అథితిగా హాజరై రాష్ట్ర బిజెపి నాయకులు నాదెండ్ల రవీందర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల గురించి, పార్టీలో అంతర్గతంగా జరిగే సంస్థాగత ఎన్నికల గురించి కార్యకర్తలతో చర్చించి, పలు సూచనలు చేసారు. అనంతరం వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు,బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని అన్నారు. ఒక ముస్లిం మైనారిటీకి చెందిన అబ్దుల్ కలాం ను రాష్ట్రపతిగా చేసిన ఘనత, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా, చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదని గుర్తుచేసారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అతని ఆశయాలే శాసనంగా భావించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని, కష్టపడిపనిచేసే ప్రతీ కార్యకర్త ను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ సూచనల మేరకు పనిచేసుకుంటూ పోతే మంచి నాయకులుగా ఎదిగేందుకు పార్టీ చక్కటి వేదిక అవుతుందని అన్నారు.

**పార్టీ ఎదుగుదలకు సైనికుడిలా పని చేస్తా**
**-పార్టీ మండల అధ్యక్షులు శివచందర్**

గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ బూతుల్లో అధిక్యం సాధించాం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలకు గెలుచుకోవడం కోసం కృషి చేస్తాం. పార్టీలో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల సందర్భంగా పార్టీ మరో అవకాశం ఇస్తే పార్లమెంటు ఎన్నికల పెరిగిన ఓటు శాతాన్ని మరింత పెంచి స్తానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్తానాలు గెలపుదిశగా కృషి



చేస్తామని అన్నారు. పార్టీ మండల అధ్యక్షులుగా ఇతరులకు అవకాశం ఇచ్చినా వారికి నా వంతు పూర్తి సహకారాలు పార్టీ ఎదుగుదలకు అందజేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి భూమయ్య, నర్సింలు, నర్సింహారెడ్డి, మహేందర్, నాగభూషణం, ఎన్.దత్తు, ఖలీల్, సంగమేశ్వర్, అశోక్, శంకర్, ప్రభాకర్, సత్యనారాయణ, రమేశ్, రాకేష్ గౌడ్, మహేష్, హనుమాన్ దాస్, అభినయ్ తధితరులు పాల్గొన్నారు.

## ఇండ్లస్థలాల విషయంలో వాస్తవాలు తెలియకుండా

# సుప్రీం కోర్టు తీర్పు

మొదటిపేజీ తరువాయి..

చాలా దారుణంగా ఉందని పాకిస్థాన్ కంటే హీనంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. దీన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జర్నలిస్టులకు సంబందించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడ్రేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉ ఒదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని త్వరలో తీసుకరానున్నట్లు తెలిపారు. జర్నలిస్టుతోపాటు వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు సైతం పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా వర్తించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా అదుకోవడంతోపాటు కొంతమందికి పెన్షన్లు కూడా అందిస్తున్నామని చెప్పారు. చనిపోయిన తరువాత వచ్చే ఎక్స్ గ్రేసియా కన్నా ఆసుపత్రుల్లో ఉండి ప్రాణాలతో కొట్టుమిట్లాడుతున్న జర్నలిస్టులను కూడా ఆదుకునేందుకు తెలరీగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఇప్పటికే ఆసుపత్రుల్లో ఉంటూ చికిత్స పొందుతున్న కొంతమందికి లక్షరుపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల ద్వార వైద్యం చేసిన అసుపత్రులకు సుమారు ఏడు, ఎనమిది వందల కోట్ల రుపాయలు ప్రభుత్వం బాకీ ఉన్నందున కొన్ని ఆసుపత్రులు వైద్యం అందించేందుకు ముందుకు రావటం లేదని వారికి రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికే రెండు వందల కోట్ల రుపాయలు చెల్లించినట్లు తెలిపారు. రోజురోజుకు మీడియాపై దాడులు పెరుగుతున్నాయంటే మనలో అనైక్యతనే అందుకు కారణమాన్నారు. మీడియా సంస్థలు తమ స్వభావాన్ని కోల్పోయి పార్టీలకు అనుసందానంగా పనిచేయడం ప్రారంభించాయని చెప్పారు. దీని వల్ల జర్నలిస్టులు తమ పాలసీని మరిచి సంస్థ పాలసీలు అంటూ అన్యాయాలను ప్రశ్నించే తత్యాన్ని కోల్పోతున్నారని అన్నారు. చాలా విషయాలు సోషల్ మీడియా ద్వారనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తున్నాయన చెప్పారు. సోషల్ మీడియా లో కూడా మంచి సంస్థలు ఉన్నాయని వాటికి కూడా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఒక పాలసీని తీసుకరానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు ఏరెడ్ల చంద్రశేఖర్రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాదికారి గుండాల యాదగిరి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణరెడ్డి, సలహాదారులు పుప్పాల ముట్టయ్య తదితరుల ఉన్నారు.

## ఛలో కరీంనగర్..

### జర్నలిస్టుల రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ:
డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్ డీజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ



(హనుమకొండ, వరంగల్ ) ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు హాజరై మాట్లాడుతూ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జనవరి 10 శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో "ఛలో కరీంనగర్" పేరిట జర్నలిస్టుల రాష్ట్ర మహాసభ పోస్టర్ ను విడుదల చేయడం జరిగిందని అన్నారు. చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న డీజేఎఫ్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ పత్రికలు, మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరూ పెద్ద ఎత్తున హాజరై జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎటువంటి జీతభత్యాలు ఆశించకుండా సమాజ శ్రేయస్సును కాంక్షించి స్వచ్ఛందంగా సేవ చేస్తున్న జర్నలిస్టులు సమాజంలో వివక్షకు గురి అవుతున్నారని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీలో, వివిధ ప్రభుత్వ రాయితీలను వర్తింపజేయడంలో జాప్యం జరుగుతుందని ఇలాంటి అనేక సమస్యల పరిష్కారం, హక్కుల సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న మహాసభను విజయవంతం చేయవలసిందిగా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు,డీజేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలోజు రాంమూర్తి,జెపిఎఫ్ రాష్ట్ర కో -కన్వీనర్ కె నరేష్,డీజేఎఫ్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోశాల బిక్షపతి గౌడ్ ,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంజాద్, డీజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షురాలు సాగంటి మంజుల, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆదిల్, వరంగల్ డీజేఎఫ్ ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్,డీజేఎఫ్ సభ్యులు సముద్రాల సురేష్, మేడిద ప్రకాష్, ఎం డి యూనస్ పాల్గొన్నారు.

## రూపాయి విలువ పడిపోతున్నా పట్టింపేది

మొదటిపేజీ తరువాయి..

'అమెరికా డాలరుతో పోలిస్తే మన దేశ కరెన్సీ రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి (85.27)కి చేరుకుంది. దీనిపై కేంద్రం స్పందించడం లేదు. 2014లో ఇదే అంశంపై నాడు గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ యూపీఏ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. యూపీఏ ప్రభుత్వం దేశ రక్షణ, రూపాయి విలువ గురించి పట్టించుకోవడం లేదని నాడు ఆయన ఆరోపించారు' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ (ఏజీతిసజీప ఖీజీప౹బల) గుర్తు చేశారు. 'నాడు ఆయన చేసిన వ్యాఖ్యలను మరోసారి గుర్తు చేస్తున్నాం. సంక్షోభాలు వస్తాయి. ఆ సమయంలో ప్రభుత్వం నిస్సహాయంగా ఉంటే సంక్షోభం తీవ్రంగా మారుతుంది. ఇప్పుడు దేశ పాలకులు రక్షణ, రూపాయి విలువ పతనం గురించి ఆలోచించడం లేదు. కేవలం తమ కుర్చీని కాపాడుకునేందుకు మాత్రమే ఆలోచిస్తున్నారు' అని విమర్శించారు. 'రాజకీయ ప్రయోజనాల కోసం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. కానీ, ప్రస్తుతం రూపాయి విలువ క్షీణత విషయంలో ప్రధాని మోదీ వద్ద ఎలాంటి మాటలు లేనట్లుగా అనిపిస్తోంది' అని అన్నారు. రూపాయి విలువను స్థిరీకరించేందుకు ఆర్‌బీఐ బిలియన్ల డాలర్ల విదేశీ మారక నిల్వలను వినియోగించిందన్నారు. ఇప్పటివరకు ఎన్ని రూ. వేల కోట్లు ఉపయోగించారని ప్రశ్నించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు

# పటిష్ట ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.




## ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

మొదటిపేజీ తరువాయి..

ముందుగా రాత్రి 9:58 గంటలకు పీఎస్ఎల్వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ-60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్-01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురోగతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్ధేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.



## ఫార్ములా కేసులో అత్యుత్సాహం ఎందుకో?

మొదటిపేజీ తరువాయి..

కొట్లాడతామన్నారు. 2025 సంవత్సరం లో కమిటీ లు ఉంటాయి, సంస్థాగత నిర్మాణం ఉంటుందన్నారు. సభ్యత నమోదు ఉంటుందన్నారు. అధ్యక్షుడు ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ పై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా ఇక్కడ బీజేపీ ఎంపీ లు, కేంద్ర మంత్రులు ఉన్నారని తెలిపారు. అందుకే అమృత్ టెండర్ లపై కేంద్రం నోరు విప్పట్లేదన్నారు. పనికి మాలిన కేస్ లు పెడుతున్నారని మండిపడ్డారు కేటీఆర్. అక్రమ కేస్ లు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. మంత్రి గా నిర్ణయం తీసుకున్నాను అని మొదటి రోజు చెప్పానని ..ఇప్పుడు కూడా అదే మాటకు చెప్తున్నానని తెలిపారు. ప్రొసీజర్ లో తప్పులు ఉంటే ఎన్నికల కమిషన్ ని అడగండి అన్నారు. రేపు కోర్ట్ ముందుకు వస్తుంది.. అందుకే నేను ఎక్కువగా మాట్లాడను అన్నారు. దీనిలో అవినీతి జరగలేదు అని వాళ్లకు కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. మొన్న సీఎం చిట్ చాట్ లో కూడా అవినీతి ఎక్కడ జరిగింది అంటే.. చెప్పలేక పోయారని కేటీఆర్ గుర్తుచేశారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967